RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 286 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

ఆదివారం 26, ఫిబ్రవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## ఎయిరిండియాలో భారీగా ఉద్యోగాల భర్తీ

**5,100 మందిని రిక్రూట్ చేసుకోనున్నట్లు ప్రకటన**



**ముంబై,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** బడా కంపెనీలన్నీ ఉద్యోగుల్ని తొలగిస్తూ పోతుంటే భారత కంపెనీ ఎయిరిండియా మాత్రం శుభవార్త చెప్పింది. టాటా గ్రూప్.. ప్రభుత్వం నుంచి ఎయిరిండియాను కొనుగోలు చేసిన తర్వాత సేవలను భారీగా విస్తరించే పనిలో పడింది. తాజాగా 470 విమానాల కొనుగోలుకు ఎయిర్‌బస్, బోయింగ్ సంస్థలతో భారీ డీల్ కుదుర్చుకున్న టాటా.. ఇప్పుడు భారీ సంఖ్యలో ఉద్యోగుల్ని నియమించుకుంటున్నట్లు ప్రకటించింది. కేబిన్ సిబ్బంది, పైలట్లు కలుపుకొని మొత్తం 5,100 మందిని తీసుకోనున్నట్లు టాటా గ్రూప్ వెల్లడించింది. ఇంటర్నేషనల్ సర్వీసులను విస్తరించే క్రమంలో ఈ నియామకాలు చేపట్టనున్నట్లు ఎయి రిండియా తెలిపింది. 5,100 ఉద్యోగాల్లో 4,200 మంది ట్రైనీ కేబిన్ సిబ్బంది, 900 మంది పైలట్లు ఉండ నున్నారు. వారికి 15 వారాల పాటు శిక్షణ ఇవ్వనున్నారు.

## అంతర్జాతీయ వేదికపై ఆర్.ఆర్.ఆర్.సత్తా



**హాలీవుడ్ ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ అవార్డుల పంట**

**కాలిఫోర్నియా,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** అంతర్జాతీయ వేదికపై ట్రిపుల్ ఆర్ సత్తా చాటుతుంది. ఇప్పటికే ఎన్నో అవార్డ్స్ సొంతం చేసుకున్న ఈ సినిమా తాజాగా మరో అవార్డ్ అందుకున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ రాజమౌళి తెరకెక్కించిన ఈ పీరియాడికల్ డ్రామా ఇప్పటికే గోల్డెన్ గ్లోబ్, క్రిటిక్ ఛాయిస్ సహా పలు అంతర్జాతీయ అవార్డులు గెలుచుకుంది. తాజాగా ఈ చిత్రాన్ని మరో అవార్డ్ వరించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో జరుగుతున్న హాలీవుడ్ ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ అవార్డులలో ప్రధానోత్సవంలో పలు విభాగాల్లో గెలిచింది. బెస్ట్ యాక్షన్ మూవీ అవార్డును సొంతం చేసుకుంది

మిగతా... 2లో



## బెంగాల్లో కేంద్రమంత్రి కాన్వాయ్‌పై రాళ్లదాడి

- దాడిలో మంత్రి నిసిత్ ప్రమాణిక్ కారు అద్దాలు ధ్వంసం
- దాడిని తీవ్రంగా తప్పుపట్టిన కేంద్రమంత్రి
- సామాన్యులకు రక్షణ ఎలా ఇస్తారని ప్రశ్న

**కోల్‌కతా,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిసిత్ ప్రమాణిక్ కాన్వాయ్‌పై రాళ్ల దాడి జరిగింది. దీంతో ఆయన ప్రయాణించిన కారు ముందున్న అద్దం ధ్వంసమైంది. స్పందించిన పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. పశ్చిమ బెంగాల్‌లోని కూచ్‌బెహార్‌లో ఈ సంఘటన జరిగింది. ఇటీవల బీఎస్‌ఎఫ్ సిబ్బంది

మిగతా... 2లో



## పనులను అడ్డుకుంటే బుద్ధిచెబుతాం

- 45 రోజుల్లోనే గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- మంత్రి హరీష్ రావు ప్రకటన

**సిద్దిపేట,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** రానున్న 45 రోజుల్లోనే గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేస్తామని మంత్రి హరీష్ రావు చెప్పారు. ఎవరైనా ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకుంటే.. వారికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. భూ నిర్వాసితులకు పరిహారం చెల్లిస్తూనే...ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు కోసం ఇటీవలే రూ.86 కోట్లు మంజూరు చేశామన్నారు. నియోజకవర్గంలోని చెరువులను, కుంటలను నీటితో నింపుతామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతోందని చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పర్యటించిన మంత్రి హరీష్ రావు ఈ కామెంట్స్ చేశారు.

దేశమంతా తెలంగాణ వైపు చూస్తోందని, పొరుగు రాష్ట్రాల ప్రజలు కూడా తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని అక్కడి రాష్ట్ర

మిగతా... 2లో

## రాజకీయ ఇన్నింగ్స్ ముగిసినట్లే..!

- జోడో యాత్ర ఓ టర్నింగ్ పాయింట్
- ఖర్గే నాయకత్వంలో 2024 ఎన్నికలకు సన్నద్ధం
- ఎఐసిసి ప్లీనరీలో సోనియా గాంధీ పిలుపు
- ప్రియాంకపై ప్రత్యేక అభిమానం
- గులాబీ పూల తివాచీ పరచిన అభిమానులు



**రాయ్‌పూర్,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** రాజకీయాల్లో ఇక తన ఇన్నింగ్ ముగిసినట్లేనని కాంగ్రెస్ ఎంపీ, యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ సంకేతాలు ఇచ్చారు. రాజకీయాల నుంచి తప్పుకోవడం గురించి ఆమె ప్రస్తావించారు. రాహుల్ చేపట్టిన భారత్ జోడో యాత్రతో తన ఇన్నింగ్స్ పూర్తికానుండటం సంతోషంగా ఉందని చెప్పారు. భారత్ జోడో యాత్రను పార్టీకి ఒక మేలి మలుపుగా ఆమె అభివర్ణించారు. మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించే లక్ష్యంతో కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న పార్టీ 85వ ప్లీనరీలో రెండవ రోజైన శనివారం ఆమె ప్రసంగిస్తూ... భారత్ జోడో యాత్రతో నా ఇన్నింగ్స్ ముగుస్తుండటం చాలా సంతోషం కలిగిస్తోంది. దేశాన్ని ఒక మలుపు తిప్పిన యాత్ర ఇది. సామరస్యం, సహనం, సమానత్వాన్ని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని ఈ యాత్ర రుజువు చేసిందని అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో 2004, 2009లో సాధించిన విజయాలు తనకెంతో సంతృప్తినిచ్చాయని, కాంగ్రెస్ పార్టీని మలుపుతిప్పిన భారత్ జోడో యాత్రతో ఇన్నింగ్స్ ముగించాలనుకోవడం సంతోషాన్ని ఇస్తోందని సోనియాగాంధీ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, యావద్దేశానికి కూడా ఇది సవాలు వంటి సమయమని, దేశంలోని ప్రతి వ్యవస్థనూ బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ తమ అధీనంలోకి తీసుకుని చిన్నాభిన్నం చేస్తున్న తరుణమని ఆరోపించారు. కొద్దిమంది వ్యాపారవేత్తలకు అనుకూలంగా వ్యవహరించడం దేశ ఆర్థిక పతనానికి కారణ మవుతోందని అన్నారు. కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదని, అన్ని మతాలు, కులాలు, జెండర్ ప్రజల వాణిని ప్రతిబింబిస్తుందని, అందరి కలలను సాకారం చేస్తుందని అన్నారు. ప్రధానమంత్రి మోదీ, బీజేపీ ఈ దేశంలోని అన్ని వ్యవస్థలను తమ అధీనంోకి తీసుకుంటున్నాయని

మిగతా... 2లో




## ఆదానీ వ్యవహారంపై ఎందుకీ మౌనం..?

- ఎల్ఐసి నష్టపోతున్నా పట్టించుకోరా
- కేంద్రం తీరుపై మండిపడ్డ ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** అదానీ కుంభకోణంలో ప్రజలు పెట్టుబడులు పెట్టిన జీవిత బీమా సంస్థ డబ్బులు ఆవిరవుతుంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవితప్రశ్నించారు. ఇడి, సిబిఐలను ఎందుకు ఇక్కడ ఉపయోగించడం లేదన్నారు. రాజకీయప్రయోజనాల కోసం దుర్వినియోగంలో ఉన్న శ్రద్ధ ప్రజల ఆస్తుల విషయంలో కానరావడం లేదన్నారు. ప్రజల డబ్బులతో ఆటలాడటం ఏంటని ధ్వజమెత్తారు. ఎల్ఐసీలో పెట్టు బడులు పెట్టిన మధ్య తరగతి ప్రజలకు

మిగతా... 2లో

## పనిచేసే భారాస ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత ప్రజలదే..

**రూ.20కోట్ల విలువైన డబుల్ రోడ్డు పనులకు మంత్రి కొప్పుల శంకుస్థాపన**

**మల్యాల ఫిబ్రవరి 25 (ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్రం విద్య, వైద్యం, నీటిపారుదల, సంక్షేమ పథకాల అమలులో దేశానికే దిక్సూచీగా మారిందని, పల్లెలు అభివఅద్ధి చెందితేనే రాష్ట్రం అభివఅద్ధి చెందుతుందనే సంకల్పంతో ప్రతి మండలంలో డబుల్ రోడ్డు, లింకు రోడ్లు నిర్మిస్తున్నామని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా నుండి పెగడపల్లి వరకు రూ.20కోట్ల విలువైన నిధులతో నిర్మించే డబుల్ రోడ్లు పనులకు మంత్రి కొప్పుల ఈశ్వర్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కలిసి శంకుస్థాపన చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తోపాటు తన చొరవతో రోడ్డు నిర్మాణానికి



సీఎం కేసీఆర్ సహకారంతో నిధులు సాధించామని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివఅద్ధి పథంలో నడిపిస్తున్నారని, విద్య, వైద్యం, నీటిపారుదల

మిగతా... 2లో



## రోడ్ల విస్తరణకు సహకరించండి

**కంటోన్మెంట్‌ను అప్పగిస్తే అభివృద్ధి చేస్తాం**

**కేంద్రానికి లేఖ రాసిన వినోద్ కుమార్**

**హైదరాబాద్,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** కేంద్ర రక్షణ శాఖ మంత్రికి తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ శనివారం లేఖరాశారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని రోడ్డు విస్తరణ పనుల కోసం ప్రభుత్వం మరోసారి కేంద్రాన్ని

మిగతా... 2లో




## రాష్ట్రంలో నియంత పాలన

- విపక్షాలను అణగదొక్కుతున్న అధికార పక్షం
- శాంతిభద్రతలు క్షీణించాయి..
- రాష్ట్రపతి పాలనే శరణ్యం
- గవర్నర్ తమిళసైకి ఫిర్యాదు చేసిన షర్మిల

**హైదరాబాద్,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతోందని, కేసీఆర్ రాజ్యాంగం అమలవుతోందని వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అధికారపక్షం ప్రతిపక్షాలను అణగదొక్కుతోందని మండిపడ్డారు. శాంతిభద్రతలు క్షీణించాయని,

మిగతా... 2లో

## ప్రజానాడి




## పట్టణాభివృద్ధి, హరితపట్టణం లక్ష్యంగా 60 కోట్లతో కొత్త బడ్జెట్

**మున్సిపల్ చేర్‌పర్సన్ గోలి శ్రీనివాస్**

**జగిత్యాల ఫిబ్రవరి 25 (ప్రజా మంటలు):** మౌళిక సదుపాయాల కల్పన, స్వచ్ఛ మరియు హరిత జగిత్యాల లక్ష్యముగా మరియు పట్టణభివృద్ధి ధ్యేయముగా 2023-24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ను రూపొందించినట్లు మున్సిపల్ చేర్ పర్సన్ గోలి శ్రీనివాస్ తెలిపారు. మున్సిపల్ సమావేశ మందిరములో చేర్‌పర్సన్ గోలి శ్రీనివాస్ అధ్యక్షతన మునిసిపల్ కౌన్సిల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశములో 60.17 కోట్ల అంచనా లతో బడ్జెట్‌ను ఆమోదించారు.సమావేశములో ఎం.ఎల్.ఏ. శ్రీ డా. యం. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ శ్రీమతి షేక్ యాస్మిన్ బాష, కమీషనర్ బోనగిరి నరేష్‌లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే డా.యం.సంజయ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము స్థానిక సంస్థలకు ప్రత్యేకముగా పట్టణ ప్రగతి కార్యక్రమము ద్వారా మున్సిపాలిటిల అభివఅద్ధికి నిధులు మంజూరు



చేస్తున్నారని, వీటి ద్వారా పట్టణ అభివఅద్ధికి మరియు పారిశుద్యమునకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆసరా పెన్షన్ ద్వారా జగిత్యాల పట్టణములోని అర్హులైన 17259 మంది లబ్దిదారులకు

మిగతా... 2లో

## దేశంలో నెత్తురోడిన రోడ్లు...

**మధ్యప్రదేశ్, గుజరాత్, ఒడిషాల్లో ప్రమాదాలు**

**వేర్వేరు ప్రమాదాల్లో 18మంది దుర్మరణం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** దేశంలో రోడ్లు నెత్తురోడాయి. వేర్వేరు ఘటనల్లో కనీసం 18మంది మృత్యువాత పడ్డారు. మూడు రాష్ట్రాల్లో జరిగిన మూడు వేర్వేరు ప్రమాదాల్లో 18 మంది మరణించగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. సిద్ధి జిల్లా రేవా-సాత్నా సరిహద్దుల్లో అతివేగంతో వచ్చిన ట్రక్కు ఆగివున్న రెండు బస్సులను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో 50 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం ధాటికి బస్సు రెండు ముక్కలయింది. మరో బస్సు నుజ్జునుజ్జు అయింది. రెండు బస్సులు సాత్నాలో జరుగుతున్న కోల్ మహాకుంభ్‌లో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు.. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇకపోతే గుజరాత్‌లో



జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందారు. వడోదరలోని నారాయణ్ వాడీ సమీపంలో అట్లదార్-పాద్ర హైవేపై ఆటో, కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలో వెళ్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పిల్లలు, తల్లిదండ్రులు మృత్యువాత పడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను

మిగతా... 2లో

# అంతర్జాతీయ వేదికపై ఆర్.ఆర్.ఆర్.సత్తా

**మొదటి పేజీ తరువాయి..**

ఆర్ఆర్ఆర్. అలాగే మరో మూడు కేటగిరిలలోనూ గెలుపొందింది. బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిలిం, బెస్ట్ యాక్షన్ ఫిలిం, బెస్ట్ ఒరిజినల్ సాంగ్, బెస్ట్ స్టంట్స్ కేటగిరీల్లో ఈ సినిమా హెచ్ సీఏ అవార్డ్స్ వరించాయి. అవార్డులను అమెరికాలో రాజమౌళి, కీరవాణి, రామ్ చరణ్ అందుకున్నారు. కాగా బెస్ట్ పిక్చర్, బెస్ట్ డైరెక్టర్ కేటగిరీల్లోనూ ఆర్ఆర్ఆర్ సినిమా హెచ్ సీఏ అవార్డ్స్ కోసం నామినేట్ అయ్యింది. హాలీవుడ్ ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ అవార్డులలో పలు విభాగాల్లో విదేశీ చిత్రాలను వెనక్కు నెట్టి మరీ తెలుగు సినిమా విజయాన్ని అందుకుంది. కేవలం మన దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ఈ సినిమాకు అద్భుతమైన రెస్పాన్స్ రాగా.. ఇప్పుడు హెచ్ సీఏ స్పాట్ లైట్ అవార్డును సైతం దక్కించుకుంది. ఆర్ఆర్ఆర్ సినిమా బెస్ట్ స్టంట్స్ అవార్డును అందించిన హెచ్ సీఏ సభ్యులందరికీ రాజమౌళి ధన్యవాదాలు తెలిపారు. ఎంతో శ్రమించి ఇందులో స్టంట్స్ కొరియోగ్రఫీ చేసిన సాల్మన్, క్లైమాక్స్ లో కొన్ని యాక్షన్ సీక్వెన్స్ లు కంపోజ్ చేసిన జూజీతోపాటు.. మా సినిమా కోసం భారత్ కు వచ్చి.. మా విజన్ అర్థం చేసుకుని మాకు అనుగుణంగా మారి కష్టపడి పనిచేసిన ఇతర స్టంట్ మాస్టర్స్ అందరికీ కృతజ్ఞతలు..సినిమాలోని రెండు , మూడు షార్ట్స్ లో మాత్రమే డూప్స్ ను ఉపయోగించామని? మిగతావన్ని ఎన్టీఆర్, రామ్ చరణ్ స్వయంగా చేశారని..వారిద్దరూ అద్భుతమైన వ్యక్తులు.. 320 రోజుల పాటు ఈ సినిమాను షూటింగ్ చేయగా.. అందులో ఎక్కువ భాగం స్టంట్స్ కోసమే పనిచేశామని.. ఇది మా సినిమాకు దక్కిన అరుదైన గౌరమని రాజమౌళి అన్నారు. ఎన్టీఆర్, రామ్‌చరణ్ ప్రధాన పాత్రల్లో రాజమౌళి డైరెక్షన్లో తెరకెక్కిన సినిమా ఆర్ఆర్ఆర్..ప్రపంచ దేశాల్లో సత్తా చాటింది. ఎన్నో ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. తాజాగా హాలీవుడ్ క్రిటిక్స్ అవార్డులను తన ఖాతాలో వేసుకుంది. హాలీవుడ్‌లో విశేషంగా భావించే హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ అవార్డులకు నామినేట్ అయిన ఆర్ఆర్ఆర్.. ఐదు విభాగాల్లో అవార్డులను గెలుచుకుంది. బెస్ట్ స్టంట్స్, బెస్ట్ యాక్షన్ మూవి, బెస్ట్ ఒరిజినల్ సాంగ్ (నాటు నాటు), బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ కేటగిరీల్లో ఆర్ఆర్ఆర్‌కు అవార్డులు దక్కాయి. బ్లాక్ పాంథర్, ది విమెన్ కింగ్, ది బ్యాట్ మ్యాన్ సినిమాలను వెనక్కి నెట్టి క్రిటిక్స్ అవార్డులను సొంతం చేసుకుంది. అంతేకాకుండా హెచ్‌సీఏ స్పాట్‌లైట్ అవార్డును కూడా గెలిచి భారతీయ సినిమా ఖ్యాతిని మరింత పెంచింది.

## పనులను అడ్డుకుంటే బుద్ధిచెబుతాం

**మొదటి పేజీ తరువాయి..**

ప్రభుత్వాలను కోరుతున్నారని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ఆగం చేసేందుకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపిం చారు. ఒకరు కూలుస్తామని.. మరొకరు పేలుస్తామని అంటున్నారని సెటైర్ వేశారు. వచ్చే నెల మార్చి నుంచి గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు అందిస్తామన్నారు. ఇందుకోసం రూ.250 కోట్లు కేటాయించామని చెప్పారు. రోజుకు ఒక బోరు మోటారు నడిచేందుకు 150 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతోందన్నారు.

## ఆదానీ వ్యవహారంపై ఎందుకీ మౌనం..?

**మొదటి పేజీ తరువాయి..**

మోదీ ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని నిలదీశారు. అదానీ కంపెనీల్లో ప్రభుత్వరంగ సంస్థ అయిన ఎల్ఐసీ పెట్టిన పెట్టుబడుల విలువ 11 శాతం మేర పడిపోవడం పట్ల కవిత తీవ్రంగా స్పందిస్తూ కేంద్రానికి ప్రశ్నల వర్షం కురిపించారు. ఇంత పెద్ద కుంభకోణం జరిగి దాదాపు రూ.12 లక్షల కోట్లు నష్టపోయినా సీబీఐ, ఈడి, రిజర్వ్ బ్యాంకు వంటి సంస్థలు ఎందుకు మౌనంగా ఉంటున్నాయని ప్రశ్నించారు. ఆ సంస్థలను కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకుంటారా అని నిలదీశారు. హిండెన్‌బర్గ్ నివేదిక బహిర్గతం అయినప్పటి నుంచి అదానీ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీతో దర్యాప్తు జరిపించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తూనే ఉందని గుర్తు చేశారు. అప్పుడే కేంద్రం స్పందించి జేపీసీ ఏర్పాటు చేస్తే ప్రజలు మరింత నష్టపోయేవారు కాదని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రం కళ్లు తెరిచి మరింత నష్టం జరగకుండా చూడాలని సూచించారు. జేపీసీని నియమించాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో నియంత పాలన

**మొదటి పేజీ తరువాయి..**

వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని షర్మిల డిమాండ్ చేశారు. గవర్నర్ తమిళిసైతో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన షర్మిల.. రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను వివరించినట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన లేదని అందుకే రాష్ట్రపతి పాలన విధించాలని గవర్నర్ ను కోరినట్లు చెప్పారు. ప్రభుత్వ పెద్దలంతా తాలిబాన్లలా వ్యవహరిస్తున్నరని షర్మిల విమర్శించారు.

ఎన్నికల సంవత్సరం కావడంతో ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రభుత్వం ప్రతిపక్షాలపై దాడులు చేస్తోందని అన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున వీధి కుక్కల దాడికి చిన్న పిల్లాడు బలైనా మున్సిపల్ శాఖ మంత్రి స్పందించకపోవడాన్ని షర్మిల తప్పుబట్టారు. బీఆర్ఎస్ లోని గూండాలు పోలీస్ యంత్రాంగాన్ని గుప్పిట్లో పెట్టుకుని పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. 3,800కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న తనపై ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని షర్మిల మండిపడ్డారు. ప్రెసిడెంట్ ముర్మును కలిసి రాష్ట్రంలో పరిస్థితులన్నింటినీ వివరించి రాష్ట్రపతి పాలన పెట్టాలని కోరుతానని చెప్పారు.

## రోడ్ల విస్తరణకు సహకరించండి..

**మొదటి పేజీ తరువాయి..**

డిమాండ్ చేశారు. ఇప్పటికే జీహెచ్ఎంసీలో కంటోన్మెంట్ బోర్డు విలీనం చేయాలని పెద్ద ఎత్తున డిమాండ్స్ ఉన్నాయని, కంటోన్మెంట్ మాకు అప్పగిస్తే జీహెచ్ఎంసీ తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. ట్రాఫిక్‌తో పాటు జనాభా పెరుగుతున్న కారణంగా అనేక రహదారులను ఏర్పాటు చేసి, కొత్త కారిడార్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట్ రోడ్డు విస్తరణ పనులకు రక్షణశాఖ స్థలం ఇవ్వాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కోరారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం కొత్తగా రోడ్డు విస్తరణ, ఓవర్లతో




పాటు డ్రైనేజీ సిస్టం మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్, బోయినపల్లి నుంచి కొంపల్లి తరహాలో పారడైస్ నుంచి శామీర్‌పేట్ వరకు ఉన్న రక్షణ శాఖ స్థలాలు ఇస్తే ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేసుకుంటామని గతంలోనే కోరామని, ఈ కారిడార్ నిర్మిస్తే కరీంనగర్ నుంచి హైదరాబాద్ ప్రయాణికులకు సమయం ఆదా అవుతుందన్నారు. ఈ మేరకు అనుమతి ఇవ్వాలని రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు.

# బెంగాల్లో కేంద్రమంత్రి కాన్వాయ్‌పై రాళ్లదాడి

**మొదటి పేజీ తరువాయి..**

కాల్పుల్లో స్థానిక గిరిజనుడు చనిపోయాడు. కూచ్‌బెహార్ ఎంపీ అయిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిసిత్ ప్రమాణిక్ దీనికి కారణమని స్థానికులు ఆరోపించారు. అధికార తృణమూల్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అభిషేక్ బెనర్జీ ఇటీవల ఇక్కడ ర్యాలీ నిర్వహిం చారు. గిరిజనుడి హత్యపై కేంద్రమంత్రి నిసిత్ ఏమీ చేయడం లేదని మండిపడ్డారు. ఆయనకు వ్యతిరేకంగా నిరసనలు చేయాలని పిలుపు నిచ్చారు. కాగా, కేంద్ర మంత్రి నిసిత్ ప్రమాణిక్ శనివారం స్థానిక బీజేపీ కార్యాలయానికి వెళ్తుండగా ఆయన కాన్వాయ్‌పై దాడి జరిగింది. స్థానికులు నల్ల జెండాలతో నిరసన తెలిపారు. కేంద్ర మంత్రి నిసిత్ కాన్వాయ్‌పైకి కొందరు రాళ్లు విసిరారు. ఈ నేప థ్యంలో ఆయన ప్రయాణించిన కారు ముందు అద్దం ధ్వంసమైంది. దీంతో పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్‌షెల్స్ ప్రయోగించారు.

మరోవైపు బెంగాల్‌లో అధికారంలో ఉన్న సీఎం మమతా బెనర్జీ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి నిసిత్ ప్రమాణిక్ మండిపడ్డారు. మంత్రికే రక్షణ లేకపోతే సాధారణ ప్రజల భద్రత గురించి ఊహించుకోవచ్చని విమర్శించారు. తన కాన్వాయ్‌పై జరిగిన దాడి సంఘటన బెంగాల్‌లో ప్రజాస్వామ్య పరిస్థితికి నిదర్శనమని ఆరోపించారు. కాగా, కేంద్ర మంత్రి కాన్వాయ్‌పై రాళ్ల దాడికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. తృణమూల్ కార్యకర్తలు ఏం చేస్తున్నారో ప్రజలు గమనిస్తూనే ఉన్నారని కేంద్రమంత్రి నిశిత్ ప్రమాణిక్ అన్నారు. అక్రమార్కులకు టీఎంసీ ఆశ్రయం ఇస్తోందని ఆయన ఆరోపించారు.

ఈ ఘటనపై బీజేపీ పశ్చిమ బెంగాల్ అధికార ప్రతినిధి షమిక్ భట్టాచార్య స్పందించారు. కేంద్ర మంత్రి కారుపై ఈ విధంగా దాడి జరిగితే, రాష్ట్రంలోని సామాన్య ప్రజల భద్రత గురించి ఆలోచించండి అని అన్నారు. రాష్ట్రంలో ఆర్టికల్ 355 విధించేందుకు గవర్నర్ చర్యలు ప్రారంభించాలని భట్టాచార్య డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే.. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ సైనికుల కాల్పుల్లో ఇటీవల మృతి చెందిన ఓ గిరిజన తెగకు చెందిన వ్యక్తి చనిపోగా.. అందుకు నిరసనగానే తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు కేంద్ర మంత్రి కాన్వాయ్ ను అడ్డుకున్నట్లు టీఎంసీ నాయకులు చెబుతున్నారు.

# రాజకీయ ఇన్నింగ్స్ ముగిసినట్లే..!

**మొదటి పేజీ తరువాయి..**

ఆరోపించారు. బీజేపీ విదేశ్వాగ్ని రగులుస్తోందని, మైనారిటీలు, మహిళలు, దళితులు, గిరిజనులను టార్గెట్ చేసుకుంటోందని అన్నారు. రాజ్యాంగ నిర్దేశిత విలువలను ప్రభుత్వ చర్యలు కాలరాస్తున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్లీనరీ రెండో రోజు కార్యక్రమంలో 15,000 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఇతర విపక్ష పార్టీలతో పొత్తులతో సహా 2024 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని ఈ ప్లీనరీలో తీసుకోనున్నారు.



దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ సారథ్యంలో చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతంగా ముగిసిన తర్వాత తొలిసారి జరుగుతున్న ప్లీనరీ కావడంతో కాంగ్రెస్ సైతం భారీ అంచనాలు పెట్టుకుంది. మొదటి రోజు జరిగిన ప్లీనరీలో, సీడబ్ల్యూసీకి ఎన్నికలు నిర్వహించ రాదని కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. సీడబ్ల్యూసీ సభ్యులను నామినేట్ చేసే అధికారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు అప్పగించాలని కమిటీ నిర్ణయించింది. కాగా, భారత్ జోడో యాత్రతో తన రాజకీయ ఇన్నింగ్స్ ముగియనుందంటూ సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, దిగ్విజయ్ పార్టీ నేతలు జైరామ్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రియాంకపై ప్రత్యేక అభిమానం: గులాబీ పూల తివాచీ పరచిన అభిమానులు**

ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న కాంగ్రెస్ 85వ ప్లీనరీ సమావేశాల్లో ఆ పార్టీ నేత ప్రియాంక గాంధీ వాద్రాకు ప్రత్యేక ప్రాధాన్యం లభించింది. ఆమె కోసం ఆ పార్టీ కార్యకర్తలు రోడ్డుపై దట్టంగా గులాబీ పూల రేకులను తివాచీ మాదిరిగా పరిచి, స్వాగతం పలికారు. ఆమె శనివారం ఈ సమావేశాలకు హాజరయ్యారు. మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశాలు శుక్రవారం ప్రారంభ మయ్యాయి. ప్రియాంక గాంధీ వాద్రా రాయ్‌పూర్‌లోని విమానాశ్రయం నుంచి ప్లీనరీకి వెళ్లే మార్గంలో తివాచీ మాదిరిగా గులాబీ పూల రేకులను పరిచారు.



రెండు కిలోమీటర్ల పొడవున పూల తివాచీని ఏర్పాటు చేసేందుకు సుమారు 6,000 కేజీల గులాబీలను వినియోగించారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. రంగు రంగుల దుస్తులు ధరించిన జానపద కళాకారులు నృత్యాలు చేస్తూ ఆమెకు స్వాగతం పలికారు. ప్రియాంకకు స్వాగతం పలికినవారిలో ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేష్ బాఘెల్, ఆ రాష్ట్ర పీసీసీ చీఫ్ మోహన్ మార్కం కూడా ఉన్నారు. ప్రియాంక విలేకర్లతో మాట్లాడుతూ, తనకు ఘన స్వాగతం లభించిందని, తాను చాలా సంతోషిస్తున్నానని చెప్పారు.

# పనిచేసే భారాస ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత ప్రజలదే..

**(మొదటి పేజీ తరువాయి)**

సంక్షేమ పథకాల్లో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే తత్వం సీఎం కేసీఆర్ది అని, కొండగట్టు దేవస్థానానికి వచ్చే లక్షలాది భక్తుల కోసం వేయి కోట్లతో అభివఅద్ధి చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. లింక్ కెనాల్ నుండి కొండగట్టుకు నీరు తరలించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని మంత్రి తెలిపారు. కొండగట్టు ఆలయ అభివఅద్ధిపై సీఎం కేసీఆర్ సమీక్షలు నిర్వహిస్తూ, ఆలయాన్ని దేశంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు పనులు ప్రారంభించారని, ప్రభుత్వానికి ప్రజలు మద్దతుఇవ్వాలిని, అవసరమైనప్పుడు ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత ప్రజలపైనే ఉన్నదని మంత్రి అన్నారు.

**-నిజమైన హిందుత్వవాది సీఎం కేసీఆర్..**

రెండు వేల కోట్లతో యాదాద్రిని అభివఅద్ధి చేశారని, కొండగట్టును సైతం వేయికోట్లతో అభివృద్ధికి బాటలు వేస్తున్న సీఎం కేసీఆర్‌ను మించిన హిందుత్వ వాది లేరని అన్నారు. పల్లెలు పట్టణాల మాదిరిగా అభివఅద్ధి చెందాయని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. 70ఏళ్ల పాలనలో ఏనాడు పేద ప్రజల అభివఅద్ధిపై గత పాలకులు దఅష్టిసారించలేదని, సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి గడపా అభివఅద్ధి చెందుతోందని. అన్నారు. అభివఅద్ధిని చూసి ఓర్వలేక, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న వారికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొండపల్కల రాంమోహన్రావు, ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎడిపెల్లి అశోక్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, పాక్స్ చైర్మన్లు ఓరుగంటి రమణారావు, అయిల్నేని సాగర్రావు, ముత్యాల రాంలింగారెడ్డి, సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి, గొడుగు కుమారస్వామి, రౌతు రవి వర్మ, సుంకె లచ్చయ్య, పొన్నం మల్లేశం, అల్లూరి రాజేశ్వర్రెడ్డి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధి, హరితపట్టణం లక్ష్యంగా

# 60 కోట్లతో కొత్త బడ్జెట్

**(మొదటి పేజీ తరువాయి)**

సంవత్సరానికి రూ.43.35 కోట్లు వారి బ్యాంక్ ఖాతా యందు జమ చేయడము జరుగుతుందని తెలియచేసారు. తెలంగాణ రాష్ట్రములో ఎక్కడా లేని విధముగా జగిత్యాల పట్టణములోని నూకపెల్లి యందు 4520ల డబుల్ బెడ్ రూమ్లను మంజూరు చేసినట్లు, అనర్హులుగా ప్రకటిం చిన వారిలో ఎవరైనా అర్హులుగా ఉన్నట్లయితే వారి దరఖాస్తులని పున:పరిశీలించడం జరుగుతున్నదని, ఎవరు ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు.

రాబోయే ఆర్థిక సంవత్సరానికి రూ. 60.17 కోట్ల బడ్జెట్‌లో, పట్టణమును హరిత జగిత్యాల లక్ష్యముగా గ్రీన్ బడ్జెట్ కు నిధులు రూ.లు 2.54 కోట్లు,. ప్రస్తుత పట్టణ ప్రజారోగ్య రిత్య పారిశుధ్య నిర్వహణకు రూ.లు 2.82 కోట్లు కేటాయించారు. ప్రజల మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యముగా అభివఅద్ధి పనుల నిమిత్తం, వీలిన గ్రామాల అభివఅద్ధి, వెనుకబడిన తరగతుల, మైనరిటిల మరియు మురికి వాడల ప్రాముఖ్యం కలిగిన వార్డుల అభివఅద్ధి, పార్కులు, ఆటస్థలాలు, పబ్లిక్ టాయిలెట్స్, ఓపెన్ జిమ్ లు, స్ట్రీట్ వేండర్ జోన్స్ ఆధునిక జంతు వధశాలల నిర్మాణం, శాస్త్రీయమైన పద్ధతిలోడంపింగ్ యార్డులు మరియ ఘణ-ద్రవ వ్యర్థాల నిర్వాహణ, మరియు మొదలగు వాటికి రూపాయలు 4.85 కోట్లు నిధులు కేటాయించి నట్లు ఛైర్మన్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ శ్రీమతి షేక్ యాస్మిన్ బాష మాట్లాడుతూ... ప్రజల మౌళిక సదుపాయాల కల్పనలో భాగముగా పట్టణములో పెండింగ్ లో ఉన్న అభివఅద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. జగిత్యాల మునిసిపాలిటి ఆస్థి పన్ను వసూలులో వెనుకబడి ఉన్నందున గౌరవ కౌన్సిలర్లు మరియు ప్రజల భాగస్వామ్యముతో 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి జగిత్యాల పట్టణమును అభివఅద్ధి చేసే విధముగా ఆక్షన్ ప్లాన్ తయారు చేయాలని కోరారు. కుక్కల బెడదను నివారించడానికి ప్రభుత్వము మార్గదర్శకాలు ప్రకారము తగు చర్యలు తీసుకొనుటకు ప్రత్యేక ఆక్షన్ చర్యలు తీసుకోవాలని, జగిత్యాల పట్టణములో నిరు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసిన వారిలో 3355 మంది అర్హులుగా గుర్తించారని,మార్చి నెలలో అన్నీ వార్డులలో వార్డు సభలు నిర్వహించి, అర్హులు మరియు అనర్హుల జాబితాను ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో కౌన్సిలర్లు అడువాల జయశ్రీ, బందారు రజనీ, వాళ్ళేంపు రేణుక, హనుమాండ్ల జయశ్రీ, బాలే లతా, తోట మల్లి కార్జున, కళ్ళేపు దుర్గయ్య, దేవేందర్ నాయక్, మూలాస్తపు లలిత, చుక్క నవీన్, తదితరులు పాల్గొన్నారు.

### గతంలో కంటే తగ్గిన మున్సిపల్ బడ్జెట్

**- హనుమాండ్ల జయశ్రీ,35 వ వార్డు కౌన్సిలర్**

జగిత్యాల మున్సిపల్ బడ్జెట్ అంతా తిరోగ్యమనంలోనే ఉందని, గత సం. కంటే ఈ సారి అన్నీ పద్దులలో తగ్గుదలే కనిపిస్తుందని 35 వార్డు కౌన్సిలర్ హనుమందల జయశ్రీ పెదవి విరిచారు. రావలసిన గరానట్ల విషయంలో కానీ ఇతర నిధులలో కానీ ఎలాంటి ముందు చూపు లేకుండా ఏదో తూతూ మంత్రం



గా బడ్జెట్ ను రూపొందించారని ఆమె విమర్శించారు. మొత్తం అంచనా ఆదాయం- 6012.82 లక్షలుకాగా, అంచనా వ్యయం-5053. 85 లక్షలు గా చూపారు. ఇది గత సంవత్సర బడ్జెట్ కన్నా రూ,473.57 లక్షల మేర తగ్గించారని, ఇందులో జనరల్ ఫండ్ కేవలం రూ,, 201.15 లక్షల పెరిగినట్లు చూపారని, గ్రాంట్ల ద్వారా వచ్చే ఆదాయం గత సంవత్సరం కంటే 1545.44 లక్ష లు తగ్గించడం అంటే తిరోగమన అభివఅద్ధేనని, ముఖ్యంగా పరిటీపక్ష కౌన్సిలర్ల వార్డులలో అబివఅద్ధి పనులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు

**ఆడిటర్ బుచ్చిబాబుకు మరో 14 రోజుల కస్టడీ**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 25(ప్రజామంటలు):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరస్టయి ఢిల్లీ తిహార్ జైల్లో ఉన్న మాజీ ఆడిటర్ గోరంట్ల బుచ్చిబాబుకు న్యాయస్థానం మరో 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. సీబీఐ విజ్ఞప్తితో ఈ




మేరకు రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు కస్టడీ పొడిగిస్తూ.. తదుపరి విచారణ మార్చి 9వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బుచ్చిబాబును ఈనెల 8న సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేసులో తెలంగాణ నుంచి అభిషేక్ బోయినపల్లి తర్వాత సీబీఐ అరెస్టు చేసిన రెండో వ్యక్తి బుచ్చిబాబే కావడం గమనార్హం. బుచ్చిబాబును ఢిల్లీకి పిలిపించిన సీబీఐ అధికారులు.. ఆయనను అరెస్టు చేశారు. గతంలో కూడా సీబీఐ, ఈడీ బుచ్చిబాబును పలుమార్లు ప్రశ్నించాయి. పంజాబ్‌కు చెందిన వ్యాపారవేత్త గౌతమ్ మల్హోత్రాను కూడా ఢిల్లీ మద్యం కేసులో ఈడీ అరెస్టు చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ విధానం రూపకల్పన, అమలులో బుచ్చిబాబు కీలక పాత్ర పోషించారని, దాని వల్ల హైదరాబాద్‌కు చెందిన హోల్ సేల్, రిటైల్ లైసెన్సీలకు, వారి ద్వారా ప్రయోజనం పొందిన వారికి అక్రమ లాభాలు సమకూరాయని సీబీఐ ఒక ప్రకటనలో తెలిపింది. కవిత జాగృతి సంస్థ ఏర్పాటు చేసినప్పటి నుంచీ ఆమె ఆడిటర్‌గా ఉన్న బుచ్చిబాబు.. మంత్రి కేటీఆర్‌కు, ఆయన సన్నిహిత నేతలకు కూడా ఆడిటర్‌గా పనిచేశారు.

# ఛత్రపతి శంభాజీ నగర్‌గా మారనున్న ఔరంగాబాద్

**రెండు నగరాల పేర్ల మార్పునకు కేంద్రం ఆమోదం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 25(ప్రజామంటలు):** మహారాష్ట్రలో రెండు నగరాల పేరు మార్చేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఔరంగాబాద్ పేరును 'ఛత్రపతి శంభాజీ నగర్'గా, ఉస్మానాబాద్ నగరానికి 'ధరాశివ్'గా పేరు మార్చేందుకు కేంద్రం అనుమతించింది. ఈ విషయాన్ని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ట్విట్టర్‌లో వెల్లడించారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రిత్వశాఖ జారీ చేసిన లేఖలను ఆయన షేర్ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నగరాల మార్పుపై తమకెలాంటి అభ్యంతరం లేదని కేంద్రం తెలిపింది. ఈ రెండు నగరాల పేర్లు మార్చాలని పలువురు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నాయి. ఈ డిమాండ్ ను ఎలక్షన్ హామీలుగా ప్రకటించిన సీఎం ఏక్‌నాథ్ షిండే తన వాగ్దానాన్ని నెరవేర్చారు. ఉద్ధవ్ ఠాక్రే మహావికాస్ అఘాడీ ప్రభుత్వం కుప్పకూలడానికి ముందు ఈ రెండు నగరాల పేర్లను మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. తాజాగా నగరాల పేర్లు మార్పు మారుస్తూ షిండే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# అన్ని రంగాల్లో భారత్ ముందుంది

**తెలంగాణ వర్సిటీ కార్యక్రమంలో గవర్నర్**

**నిజామాబాద్,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** చిన్న పిల్లల్లో పౌష్టికాహారం లోపం నివారణకు చిరుధాన్యాలను ఉపయోగించుకోవాని గవర్నర్ తమిళి సై పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలకంటే భారత్ ఇవాళ అన్ని రంగాల్లోనూ ముందుందన్నారు. ఇదంతా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విజన్ తో




సాధ్యమైందని చెప్పారు. 2023 సంవత్సరాన్ని మిల్లెట్ ఇయర్ గా జీ20 దేశాలు నిర్వహిస్తున్నాయని వెల్లడించారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశిం చుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ యూనివర్సిటీలో 'ఇండియాస్ జీ 20 ప్రెసిడెన్సీ ఛాలెంజ్ అండ్ ప్రాస్పెక్ట్స్ ఫర్ ఇండియా యాజ్ ది గ్లోబల్ లీడర్' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హాజరయ్యారు. వర్సిటీ విసి తదితర అధికారులు హాజరయ్యారు.

# దేశంలో నెత్తురోడిన రోడ్లు...

**మొదటి పేజీ తరువాయి..**

పోస్టుమార్టంకు తరలించారు.

పాద్రాలోని లోలా గ్రామానికి చెందిన అరవింద్ నాయక్ కుటుంబం వివాహానికి హాజరై తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని వడోదర అసిస్టెంట్ కమిషనర్ ప్రణవ్ కటారియా తెలిపారు. ఆరుగురు ప్రయాణిస్తున్న ఆటోను ఎర్టిగా కారు ఢీకొట్టగా... ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారని...మరో ఇద్దరు ఆసుపత్రిలో మరణించినట్లు చెప్పారు. 8 ఏళ్ల ఆర్యన్ చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని..కారు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మృతులు అరవింద్ నాయక్, అతని భార్య కాజల్, కుమారుడు గణెళిష్, కుమార్తె



దృష్టి, మేనకోడలు శివానిగా గుర్తించామన్నారు. ఒడిశాలోని జాజ్ పుర్ జిల్లాలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ధర్మశాల పీఎస్ పరిధిలోని నెయిల్‌పూర్ సమీపంలో రెండు ట్రక్కులు ఢీ కొనడంతో ఏడుగురు దుర్మరణం చెందారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరిన ధర్మశాల పోలీసులు, ÷ర్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఏడుగురు వ్యక్తులతో కోల్‌కతా వైపు వెళ్తున్న ఓ ట్రక్కు .. ఆగి ఉన్న మరో ట్రక్కును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని ధర్మశాల పోలీసులు తెలిపారు. ఆరుగురు అక్కడిక్కడే మరణించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారని చెప్పారు. మృతులంతా పశ్చిమబెంగాల్ కు చెందిన వారీగా గుర్తించారు.

### మధ్యాహ్న భోజనానికి
## అదార్ లింక్ విరమించుకోండి

**జనగామ ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** దేశంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన పీఎం పోషన్ పోర్టల్ లో తప్పకుండా ఆధార్ కార్డు అప్లోడ్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని,



దీనిని వెంటనే విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య కి మెమొరాండం అందజేశారు. అనంతరం ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దడిగే సందీప్, ధర్మభిక్షం మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్నారని, ప్రైవేట్ పాఠశాలలో చదువుకునే స్తోమత లేక ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. కనీసం సరైన భోజనం అందని కుటుంబాలకు చెందిన విద్యార్థులు పాఠశాలలో నైనా మధ్యాహ్న భోజనం చేయటానికి వెళ్తుంటారు. కానీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందకుండా పోతుందని, దానివల్ల విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న రైల్వే ప్రిన్సిపల్

**గుంతకల్లు ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి చీఫ్ మెడికల్ డైరెక్టర్ నెక్కంటి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి సికింద్రాబాద్ రైల్వే



ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ (డోరా రామారావు కుటుంబ సభ్యులతో ఆలయానికి విచ్చేశారు. మరియు గుంతకల్ రైల్వే చీఫ్ మెడికల్ సూపర్నెంట్ ప్రభావతి గజలక్ష్మి ఆలయానికి విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకోవడం జరిగింది. ఆలయ అర్చకులు వారికి శేష వస్త్రముతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది. తదనంతరం డోరా రామారావు అన్నదానానికి రూ. 5,116/- విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయ సూపరిండెంట్ రామ్మోహన్, బిజెపి స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ మరియు ఆలయ పూర్వ ధర్మకర్త వనగొంది విజయలక్ష్మి, ఆలయ పూర్వ ధర్మకర్త నారాయణ స్వామి, రైల్వే హెల్త్ ఆఫీసర్ శ్యామ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రుడి సన్నిధిలో పీవీ కుటుంబం ప్రత్యేక పూజలు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** పవిత్ర పుణ్యక్షేత్రం కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయాన్ని శనివారం మాజీ ప్రధాని దివంగత పి.వి.



నరసింహారావు సోదరుడు, పి.వి. మనోహర్ రావు కుటుంబ సమేతంగా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు దేవస్థాన పూర్వ ప్రధాన అర్చకులు స్వాగతం పలికారు. శివరాత్రి సందర్భంగా గత చాలా కాలంగా మనోహర్ రావు కుటుంబ సభ్యులు వంగరకు వచ్చి అక్కడ కైలాస కల్యాణి దేవాలయంలో నిర్వహించే వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయాన్ని క్రమం తప్పకుండా సందర్శిస్తారు. పి.వి. మనోహర్ రావు 1989-84 కాలంలో కొత్తకొండ ఆలయ చేర్మన్ గా ధ్వజస్తంభ ప్రతిష్ఠా, నవగ్రహ మండపం, లక్ష్మీ గణపతి ఆలయాల ఏర్పాటుకు కృషి చేశారు. ఆయన వెంట సతీమణి సరస్వతి, రెండో కుమారుడు భార్గవి రాజ్, మోహన్ దంపతులు వున్నారు.

## ప్రీమియర్ లీగ్ విజయవంతం చేయాలి

**మల్లాపూర్ ఫిబ్రవరి 24 ( ప్రజామంటలు):** మల్లాపూర్ మండల కేంద్రంలో త్వరలో ప్రారంభమయ్యే మల్లాపూర్ మండల ప్రీమియర్ లీగ్ (ఎంపిఎల్) కి అధ్యక్షులుగా



ఎం.డీ. మహబూబ్ ఖాన్ (మొగిలిపేట), ఉపాధ్యక్షులుగా రేవెల్లీ ప్రవీణ్ (ముత్యంపేట), క్యాషియర్ గా బండి స్వామి (మల్లాపూర్) ని క్రీడాకారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వారి ఆధ్వర్యంలో జరిగే లీగ్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల క్రీడాకారులు అశ్విన్, రఫీ, కిషోర్, మోతే రవి, గోల్కొండ ప్రవీణ్, సంజీవ్, పులేరి రాము, నరహరి, ఫ్రాంచైజ్ ఓనర్స్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఫౌండేషన్‌కు విరాళాలు ఇవ్వడం సేవా గుణానికి తార్కాణం

● డా. బాబూరావు

**జనగామ ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** అవసరార్తులను అవసర సమయంలో ఆదుకొనే సంస్థ లయన్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కు విరాళాలు ఇవ్వడం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆ సంస్థ ఏరియా లీడర్ లయన్ డా. బాబూరావు కోరారు. శుక్రవారము రాత్రి జనగామలోని ఎస్.ఎస్.ఎన్. గార్డన్స్ ఆవరణలో జరిగిన 1వ రీజియన్ ప్రాంతీయ మహాసభ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. హరిహరన్ రీజియన్ మీట్ పేరుతో జరిగిన ఈ కార్యక్రమానికి రీజియన్ చైర్మన్ దోర్నాల వేంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. రీజియన్ ప్రథమ మహిళ అనిత జ్యోతి ప్రజ్వలన చేయగా జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ.... ఆపదలో ఉన్నవారిని తక్షణం ఆదుకునే సేవా సంస్థ లయన్స్ అని జాతీయ మల్టీపుల్ స్థాయిలో వరంగల్ ఉమ్మడి జిల్లాలకు చెందిన 320ఎఫ్ అన్ని రకాల సేవా రంగాలలో ముందంజలో ఉందని అన్నారు. లయన్స్ క్లబ్స్ ద్వారా లయన్స్ ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని వారి అవసరాలకనుగుణంగా సేవా చేస్తున్న క్లబ్ ల సారదుల్ను ఆయభినందించారు. వీరి పిలుపు కు స్పందించి లయన్స్ ఫౌండేషన్ కు వెయ్యి అమెరికన్ డాలర్ల చొప్పున విరాళం ఇచ్చుటకు ముందుకు వచ్చిన లయన్ నాయకులు ఇ. నరేందర్, బి. కైలాసం, వి. నరసింహ రెడ్డి, సిహెచ్ రవీందర్ రెడ్డి, ఎం. వేణుగోపాల్, జిల్లా రాజేశ్వర్ రావు, బి. బాలభరద్వాజ లను జిల్లా గవర్నర్ అభినందించారు. రీజియన్ పరిధిలోని జనగామ మిలీనియం, ఆబాద్, శ్రీసాయి, ఒంశాయి, బచ్చన్నపేట్, గ్రేటర్, బిబాయుజ్, సెంటినేయల్, పాలకుర్తి, ముత్తారం, దేవరుప్పుల క్లబ్ ల భాద్యులు గత ఎనిమిది మాసములలో నిర్వహించిన సేవా కార్యక్రమముల వివరాలను తెలియపరుస్తూ ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ ఎకరూప దుస్తులు ధరించి, అద్భుత నృత్యలతో అలరింపజేస్తు శోభాయమానంగా బ్యానర్ ప్రెజెంటేషన్ చేసారు. ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేసిన ఈ వేడుకలో వైస్ జిల్లా గవర్నర్ లు ఎన్. వెంకటేశ్వర రావు, కుందూరు వెంకట్ రెడ్డి, మాజీ గవర్నర్లు డా. ది. లవకుమార్




రెడ్డి, కాసం అంజయ్య, ముచ్చ రాజి రెడ్డి, పోకల చందర్, కెసి జాన్ బన్నీ, పొట్లపల్లి శ్రీనివాస రావు, జిల్లా నాయకులు నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్ రావు, చంద్రగిరి ప్రసాద్, రీజియన్ మీట్ చైర్మన్ కుర్రెంల యాదగిరి, ఏనుగు నర్సిరెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, మార్కల యాది రెడ్డి, ఆకుల మహేష్ కుమార్, క్రిష్ణ జీవన్ బజాజ్, ఉషామార్త, జి. ప్రమోద్ కుమార్, రేగురి వెంకన్న, కే. రాంగోపాల్ రెడ్డి, డి. వెంకట స్వామి, , డా. బైరి లక్మినారాయణ, వనం గోపాల్ రావు, జోన్ చైర్మన్ లు జిల్లా రాజేశ్వర్, కే. రాజశేఖర్ రెడ్డి, ఏ. రాఘవరావు, రీజియన్ కార్యదర్శి కర్రే కృష్ణ తదితరులు పాల్గొనగా మాస్టర్ ఆఫ్ సెర్మోని గా పెండం వేణుమాధవ్ రావు వ్యవహారించారు. ఈ సందర్భంగా ప్రచురించిన అగ్రగామి ప్రత్యేక సంచికను ముఖ్య అతిథి ఆవిష్కరించారు.

## వంగర బాలికల ఆశ్రమ పాఠశాల పి.వి. కుటుంబం మానస పుత్రిక

◆ సీనియర్ జర్నలిస్ట్ పీ.వీ. మదన్మోహన్

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** డా. రంగారావు గురుకుల కళాశాల సీనియర్ ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఇంటర్ వరకు ఆశ్రమ విద్యా విధానంలో విద్యాబుద్ధులు నేర్చుకున్న పిల్లలు ఇంటర్ అనంతరం బాహ్య ప్రపంచానికి దగ్గరవుతారని విద్యార్థి




జీవితంలో ఇదే కీలమని సీనియర్ జర్నలిస్టు పి.వి.మదన్ మోహన్ అభిప్రాయపడ్డారు. శనివారం వంగర లోని డా. పి.వి. రంగారావు గురుకు పాఠశాల/కళాశాల సీనియర్ ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆశ్రమ విద్యను అభ్యసించే సమయంలో విద్యార్థులు క్రమశిక్షణ కొనసాగిస్తే ఉత్తమ పౌరులుగా ఎదిగి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవచ్చుని ఆయన తెలిపారు. మాజీ ప్రధాని పి.వి. రాష్ట్ర విద్యా మంత్రిగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో నల్గొండ జిల్లా సర్వేల్ గ్రామంలో మొట్టమొదటి ఆశ్రమ పాఠశాల ప్రారంభించారని గుర్తు చేశారు. అనంతరం అనేక పాఠశాల/కళాశాలు ఏర్పాటైనట్లు వివరించారు. వంగర కు సంబంధిత ఆశ్రమ విద్యా వ్యవస్థలో నాటి విద్యా మంత్రి స్వర్గీయ డా.రంగారావు కృషి మరువ లేనిదనీ, వంగర పాఠశాల ఆయన మానస పుత్రికగా మదన్ మోహన్ అభివర్ణించారు. కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ మాట్లాడుతూ%శా%. పి.వి. నరసింహారావు గ్రామంలో తమ విధులు నిర్వహించడం గొప్ప



అనుభూతిగా పేర్కొన్నారు. కళాశాలను డిగ్రీ కళాశాలగా మార్చాల్సిన వుందని, భవనాలకు గాను డా. రంగారావు కేటాయించిన స్థలం వుందని తెలిపారు. ఏస్సెసి, ఇంటర్మీడియట్ లలో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత వుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల రోజులలో కొనసాగిన అనుభవాలను వివరించారు. అనంతరం పి.వి.మదన్ మోహన్ ఎగ్జామినేషన్ ప్యాడ్స్ అందచేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పి. వి. కిరణ్, పాఠశాల పేరెంట్ కమిటీ చేర్మన్ రమేశ్, అధ్యాపక సిబ్బంది ధర్మ, భార్గవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ప్రజా గోస - బీజేపీ భరోసా

**స్టేషన్ ఘన్‌పూర్ ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ శక్తి కేంద్రం లోని 110,111,112, 113 పోలింగ్ బూత్ పరిధిలో ఛత్రపతి శివాజీ చౌక్ వద్ద ప్రజా గోస - బీజేపీ భరోసా శక్తి కేంద్ర ఇంచార్జ్, తాళపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన మండల అధ్యక్షులు గట్టు క్రిష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్నర్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా, ప్రధాన వక్తగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి పాల్గొన్నారు. బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశ్మంత్ రెడ్డి, జిల్లా ఇంఛార్జి పొనుగోటి పాపారావు, మాజీ ఎంపీ గుండె విజయరామారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవి ఎల్ ఎన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బెజాడి బీరప్ప, వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగందేర్ రెడ్డి, నియోజకవర్గ ప్రబారీ, ఎస్సీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్, నియోజకవర్గ పాలక్ వట్టివల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, జనగామ, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కన్వీనర్స్ ఐలోని అంజి రెడ్డి- బల్ల శ్రీను గార్ల తో కలిసి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బొజ్జపల్లి రాజయ్య తనయుడు జాఫర్ ఘడ్ మండల కార్నర్ మీటింగ్ ల ఇంచార్జ్ బిజెపి రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు సాకే సంపత్ - రావుల రమేష్ నియోజకవర్గ పరిధిలోని మండల




పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సద్గురు సంత్ సేవా లాల్ జయంతి, సమీక్ష సమావేశం

**జగిత్యాల ఫిబ్రవరి 25 (ప్రజా మంటలు):** ఆదివారం శ్రీ సద్గురు సంత్ సేవా లాల్ జయంతి సందర్భంగా అధికారులు, బంజారా నాయకులతో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సద్గురు సంత్ సేవా లాల్ జయంతి ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నామని, అధికారులు, బంజారా నాయకులు సమన్వయంతో పనిచేసి రేపటి జయంతిని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ, జెడ్పీ సీఈఓ రామానుజచార్య, రాయికల్ ఎమ్మార్వో ఖయ్యుం, జిల్లా బంజారా నాయకులు లావుడ్యా సురేందర్ నాయక్, దశరథ్ నాయక్,



ఎమ్ సురేందర్ నాయక్, సర్పంచ్ నందు నాయక్, మహేష్ నాయక్, రమేష్ నాయక్, తిరుపతి నాయక్, డిటి వినయ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ బి బాయిజ్ క్లబ్‌కు అవార్డుల పంట

**జనగామ ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** జనగామలో శుక్రవారము రాత్రి జరిగిన లయన్స్ ప్రాంతీయ మహాసభ హరిహరన్ రీజియన్ మీట్ లో ఈ సంవతరం ప్రారంభంలో స్థాపించిన లయన్స్ క్లబ్ జనగామ బి



బాయిజ్ కు అనేక అవార్డులు లభించాయి. బుక్క బాలబర్వాజ్ చార్టర్ అధ్యక్షునిగా స్థాపించిన ఈ క్లబ్ పాల్గొన్న తొలి ప్రాంతీయ మహాసభలో మెంబర్షిప్ గ్రోత్ అవార్డుతో పాటు మరో నాలుగు సేవా కార్యక్రమాల అవార్డులు, ఉత్తమ అధ్యక్షుడు బాల బర్వాగ్, కార్యదర్శి ఎల్. కిశోర్, కోశాధికారి బాలరాజు తో పాటు కమిటెడ్ చైర్మన్ గా కన్న శ్రీనివాస్ కు అలాగే థర్డ్ బెస్ట్ క్లబ్, బ్యానర్ ప్రెజెంటేషన్ అవార్డులు రీజియన్ చైర్మన్ దోర్నాల వేంకటేశ్వర్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తమను అభినందించిన నాయకులకు అధ్యక్షుడు కృత్ఞతలు తెలిపారు.

## మన ఊరు-మన బడి ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్

**చిల్పూర్ ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** మండలంలోని రాజవారం గ్రామంలో సర్పంచ్ మారేపల్లి తిరుమల, యంపిటిసి లలితాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న స్టేషన్ ఘణపూర్



ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మరియు జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %ఢ% బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో 35 లక్షల వ్యయంతో చేపట్టిన మౌలిక సదుపాయాలు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నయి. మన ఊరు-మన బడి కార్యక్రమంతో పాఠశాలలు అభివృద్ధికి దోహదం పడుతుందని తెలిపారు.

## కెటిఆర్ పర్యటన గూర్చి సన్నాహక సమావేశం

**జనగామ ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశానుసారం లింగాల ఘణపురం మండల ఇంచార్జి మెట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్



పార్టీ అధ్యక్షులు బస్వాగాని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన, ఈనెల 27న కెటిఆర్ స్టేషన్ ఘణపురం పర్యటన నిమిత్తం భారీ బహిరంగ సభకు గ్రామాల్లో కార్యకర్తలను తరలించేందుకు గ్రామ స్థాయి సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగాల ఘణపురం మండలం ఎం.పి.పి. చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జడ్.పి.టి.సి. గుడి వంశీధర్ రెడ్డి, నియోజకవర్గ వర్ఫ్బ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, జిల్లా దిశా కమిటి సభ్యులు ఉడుగుల భాగ్యలక్ష్మి, మాజీ మండల అధ్యక్షులు దుంబల భాస్కర్ రెడ్డి, మార్పు శ్రీనివాస్ రెడ్డి, చిట్ల భూపాల్ రెడ్డి, దూసరి గణపతి, కుమారస్వామి, బాలరాజు, వంగ నాగరాజు,విజయ్ భాస్కర్, క్రిష్ణ రెడ్డి,ఆంజనేయులు, కరుణాకర్, శ్రీహరి, ఉపేందర్, విష్ణు, గంగాధర్, అన్ని గ్రామాల సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మల్యాల - పెగడపెల్లి రోడ్డు విస్తరణకు శంకుస్థాపన

**జగిత్యాల ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** 20 కోట్లతో మల్యాల -



పెగడపెల్లి రోడ్డు విస్తరణకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, జెడ్పీటీసీ రాజేందర్ రావు, వోరుగంటి రమణరావు, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, ఏఎంసి ఛైర్మెన్ లోక నిర్మల మల్లారెడ్డి, పాక్స్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, వేణు, వైస్ ఎంపీపీ ప్రసాద్, ఎంపీటీసీ బొమ్మెన జమున స్వామీ, సర్పంచ్ శ్రీనివాస్, ఏఎంసి వైస్ చైర్మన్ అంజి, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# వివేకా హత్యకేసులో చిక్కడుదొరకడు ఎవరో?!

వైఎస్ వివేకాను హత్య చేసిన వారెవరో గానీ చాలా తెలివిగా చేశారని అనిపిస్తోంది. ఎవరికీ చిక్కకుండా ఉంటున్న చిక్కడు దొరకడు ఎవడో సిబిఐ కూడా పట్టుకోలేక పోతున్నది. అంటే పక్కా ప్రణాళికతోనే చేశారని అనుకోవాలి. ఆనవాళ్లు లేకుండా..అనుమానాలు రాకుండా... విచారణలో దొరక్కుండా హత్యను చాలా పక్కగా చేశారని అర్థం అవుతోంది. సిబిఐ కూడా ఈ విషయంలో కూపీలాగ లేకపోతున్నది. మరోవైపు సిబిఐ విచారణలో భాగంగా అవినాశ్ రెడ్డిని విచారించడంతో వైసిపి ఎందుకనో ఉలిక్కిపడుతోంది. అవినాశ్ రెడ్డి అమాయకుడని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వాపోతున్నారు. నిజానికి అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం సిఐడిని ఉపయోగించి అనేకానేక కేసులను తవ్వుతూ..అనుమానం ఉన్నవారినల్లా బొక్కలో తోస్తోంది. కానీ వివేకానంద రెడ్డి హత్య కేసులో మాత్రం మిన్నకుంటోంది. ఇక్కడే అందరికీ అనుమానాలు వస్తున్నాయి. సొంత చిన్నాన్న హత్య కేసును ఛేదించలేని చేవ చచ్చిన పాలకుడిగా జగన్ ప్రజల ముందు నిలిచాడు. మానాన్నను చంపినవాళ్లను ఇంకెప్పుడు పట్టుకుంటారని దారుణ హత్యకు గురైన వై.ఎస్. వివేకా నందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి అడిగిన సూటి ప్రశ్నకు నేటికీ సమాధానం దొరకలేదు. సోదరుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తనకు న్యాయం జరగడం లేదని స్వయం గా ఆమె ఢిల్లీలో విలేఖరుల సమావేశంలో ఆవేదన వ్యక్తంచేయడం కూడా జగన్ వైఫల్యాన్ని ఎత్తి చూపింది. ఈ కేసును హైదరాబాద్‌కు బదలాయించిన తరవాతనే కొంత కదలిక వస్తోంది. అవినాశ్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని సిబిఐ విచారణను వేగవంతం చేసింది. రాజకీయంగా అడ్డు తొలగించుకునేందుకే వివేకాను హత్య చేశారన్న ప్రాథమిక అంచనా అంటూ ప్రచారం సాగుతోంది. ఇది నిజమా కాదా అన్నది సిబిఐ దర్యాప్తులో బట్టబయలు కానుంది. అయితే ఈ మొత్తం వ్యవహారంలో సిఎం జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి, అవినాశ్ రెడ్డిలకు మాత్రం కేసును త్వరగా తేల్చి నిందితులను పట్టుకోవాలన్న పట్టుదల ఎక్కడా కానరావడం లేదు.

పులివెందులలో తమ బంధువులు కాకుండా బయటి వ్యక్తులు వచ్చి హత్య చేసే అవకాశమే లేదని కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిపై తనకు అనుమానం ఉందని డాక్టర్ సునీత.. గతంలోనే చెప్పారు. వివేకా హత్య జరిగి నాలుగేళ్లు గడిచినా బాధ్యులను అరెస్ట్ చేయకపోవడంతో అనుమానాలు పెరుగుతున్నాయి. నిజానికి వివేకా పట్ల గౌరవం ఉండివుంటే ఈ కేసులో సిఎం జగన్ సీరియస్‌గానే స్పందించి ఉండేవారు. డాక్టర్ సునీత ప్రశ్నలకు, సందేహాలకు సమాధానం చెప్పవలసి వస్తుందనే మౌనంగా ఉంటున్నారా అన్నది కూడా అర్థం కావడం లేదు. ఈ హత్యకేసును టిడిపికి ముడిపెట్టి రాజకీయ లబ్ధి పొందే క్రమంలో దీనిగురించి పెద్దగా స్పందించడం లేదా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. సొంత బాబాయ్ ఇంట్లో హత్యకు గురైనప్పుడు తొలుత



సాధారణ మరణంగా నమ్మించే ప్రయత్నం చేసిన జగన్ బంధువులు సాక్ష్యాలను మాయం చేయడానికి కూడా ప్రయత్నించినట్టు వార్తలు వచ్చాయి. బాత్‌రూమ్‌లో రక్తపు మడుగులో వివేకానందరెడ్డి పడి ఉన్న దృశ్యాలు బయటకు రావడంతో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడే హత్య చేయించారని ప్రచారం కూడా జరిగింది. కోడికత్తి కేసు కూడా ఇలాగా నీరుగారి పోతోంది. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే వివేకా హత్య కేసును ఛేదిస్తారి అంతా భావించారు. కానీ నీరుగార్చే ప్రయత్నాలను ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి చేశారన్న అనుమానాలు కూడా బలపడుతున్నాయి. ఎందుకంటే చంద్రబాబు హయాంలో హత్య కేసును దర్యాప్తు చేయడానికి నియమితులైన అధికారులను జగన్ ముఖ్యమంత్రి అయ్యాక బదిలీ చేశారు. వారిలో కొందరికి పోస్టింగులు కూడా ఇవ్వలేదు. హత్య కేసును నీరుగారుస్తున్నారన్న అనుమానం రావడంతో వివేకా సతీమణి హైకోర్టును ఆశ్రయించారు. తన భర్త హత్య కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని ఆమె న్యాయస్థానాన్ని వేడుకున్నారు. సీబీఐ దర్యాప్తు విషయంలో జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక యూటర్న్ తీసుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టులో పిటిషన్ వేసిన జగన్.. ముఖ్య మంత్రి అయ్యాక సీబీఐ దర్యాప్తు అవసరం లేదని ప్రభుత్వం తరఫున అఫిడవిట్ దాఖలు చేయడం జరిగింది. దీంతో కేసును త్వరితగతిన ఛేదిస్తారని అంతా భావించారు. కానీ అలాంటిదేమీ లేకుండా పోయింది. సొంత బాబాయ్‌ని దారుణంగా చంపినవారిని పట్టుకోవడానికి జగన్‌రెడ్డి ఆధీనంలోని పోలీస్ శాఖ ఎందుకు విఫలం అయ్యిందనేదానికి సమాధానం లేదు. పైగా ఇప్పుడు అవినాశ్‌ను విచారిస్తుంటే ఆయన అమాయకుడని సజ్జల అంటున్నారు. సజ్జల అంటున్నారంటే సిఎం జగన్ అన్నట్లుగానే భావించాలి. జగన్ వ్యవహార శైలి పట్ల అనుమానం కలిగిన వివేకానందరెడ్డి సతీమణి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తమకు న్యాయం చేయవలసిందిగా అర్థించడం కోసం డాక్టర్ సునీతారెడ్డి రెండు మూడు పర్యాయాలు ముఖ్య మంత్రి జగన్‌ని కలిశారు.

పులివెందులలోనే నివసిస్తున్న వారి బంధువుల్లో కొంతమంది ముఖ్యులు కూడా సునీతతో పాటు జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు. అయినా హత్యకేసు తేలలేదు. ఇక్కడ ఒకటి మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. వివేకా హత్య కేసును ఛేదించాలన్న పట్టుదల సిఎం జగన్‌లో కానరావడం లేదు. అలాగే హత్య ఎవరు చేశారో..ఎందుకు చేశారో పక్కన పెడితే జగన్‌కు ఇందులో ఆసక్తి లేకుండా పోయిందన్నది వాస్తవం. అందువల్ల ఆయన ఈ కేసును పెద్దగా పట్టించుకోవడం లేదు. వైఎస్ షర్మిల కూడా విచారణ జరగాలని కోరుకుంటున్నారు. దోషులు పట్టుబడాల్సి ఉందంటున్నారు. కానీ కుటుంబంలో ఎక్కడా వివేకానంద మర్డర్‌పై సీరియస్‌గా మద్దతు దక్కడం లేదు. కాబట్టి ఈ హత్య కేసులో సిబిఐ విచారణ ద్వారా దోషులను పట్టుకోగలిగితేనే దీని వెనక ఉన్న కుట్ర కోణం కూడా బయటపడగలదు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## స్నేహ ధర్మం

ఒక పెద్ద అడవి. అందులో అనేక రకాల జంతువులను నివసిస్తున్నాయి. కుందేల్లు చాలా ఉన్నాయి. తెల్లగా బొద్దుగా చెంగుచెంగున ఎగురుతుంటాయి. రెండు కుందేలు ఎటు పోయిన కలిసిపోయేవి. కలిసి కబుర్లు చెప్పుకునేవి. కలిసి ఆడుకునేవి.

ఒకరోజు ఒక కుందేలు ఆహారం తింటూ వలలో చిక్కుకుంది. వేటగాళ్లు కుందేలు పడతారు అని మిత్రుని మాటలు గుర్తుకు వచ్చాయి. భయం గా ఏడుస్తూ అటు ఇటు కదులుతుంది.

తన మిత్రుడు ఎంతకు ఇంటికి రాకపోవడంతో అటు ఇటు



చూస్తుంది. ఉదయం పోయిన వాడు త్వరగా ఇంటికి రావాలి కదా. ఎండ కూడా బాగా అయింది. సూర్యుడు నడి నెత్తిమీదికి వచ్చాడు. ఏదైనా ఆపద రాలేదు కదా అంటూ కుందేలు ఆలోచించ సాగింది.

మిత్రమా! ఎక్కడ ఉన్నావు అంటూ అరుస్తూ అటు ఇటు పరుగులు తీసింది. దూరంగా ఒక చెట్టు కింద ఏడుస్తున్న కుందేలు కనబడింది. పరుగున దగ్గరకి రాబోయింది. ఆగు మిత్రమా అక్కడే ఆగు. నేను ఇప్పుడు వలలో చిక్కుకున్నాను. నన్ను తాకితే నీవు కూడా వలలో పడతావు అని ఏడుస్తూనే అంది.

అయ్యో ఎంత పని అయింది అంటూ బయట ఉన్న కుందేలు అంది. మిత్రమా ఇప్పుడు నువ్వు చేసేది ఏడుపు కాదు. దేవుడు నాకు ఇంతే రాసినట్లు ఉంది. అదిగో వేటగాళ్లు వస్తారేమో పోయి నీవైనా సుఖంగా ఉండు అంది లోపలికిందేలు.

నీ ప్రమాదం నాది కాదా? పోతే ఇద్దరం పోదాం. లేదా ఇద్దరం ఆపద నుండి బయటపడదాం.

మనవలలో కుందేలు పడిందిరా. లోపల ఒకటి బయట ఒకటి ఉన్నాయి. అయినా మనల్ని చూసి పారిపోవాలి కదరా బయటది అన్నాడు వేటగాడు మరొకరితో. అవున్రా దీనికి ప్రాణమీద తీపి లేదేమో లేదా మంచి స్నేహితులు, అన్నదమ్ములు అయి ఉంటాయి మనలా అన్నాడు మరొక వేటగాడు.

ఆగు మానవా! వీడు నా స్నేహితుడు. మేము మేము కలిసి ఆడుకుంటాం. కలిసి తింటాం. కలిసి పాడుకుంటాం. కలిసి మీకు దొరుకుతాం... అన్నది బయట ఉన్న కుందేలు.

ఆగకు మానవా! వాడి మాటలు వినకు. వాడు నా స్నేహితుడే, అయినా నేను నీ వలలో చిక్కుకున్నాను. కాబట్టి నన్ను తీసుకొని పొమ్ము. వాడిని వదిలి పెట్టు అన్నది లోపలి కుందేలు .

మీరు మా పిల్లల స్నేహాన్ని గుర్తుకొస్తున్నాయి. అంటూ వాళ్ళను మెల్లగా వలను తీశారు పొండి పోయి ఆడుకోకండి అని వదిలిపెట్టారు. మనసున్న మంచి మంచి వేటగాళ్లు.

– పెందోట వెంకటేశ్వర్లు
సిద్దిపేట.

# ఆచరణాత్మక మానవతావాది హేమలతా లవణం

### ఫిబ్రవరి 26... హేమలతా లవణం జయంతి

జోగినీ దురాచార నిర్మూలన, నేరస్థుల సంస్కరణల కోసం అవిరళ కృషి జరిపిన మహిళా సంఘ సంస్కర్త, ప్రముఖ రచయిత్రి డాక్టర్ హేమలతా లవణం. స్వాతంత్ర్యానంతర భారత దేశంలో సంఘ సంస్కరణ ఉద్యమానికి అవిరళకృషి చేసిన ప్రముఖ సామాజిక సేవకురాలు. సంఘం విస్మృతుల్కెన దళితులను, గిరిజనులను సంస్కరణోద్యమ అజెండాలో చేర్చి సమకాలీన భారత చరిత్రలో ఒక ప్రధాన మైలురాయిగా మిగిలారు. సుప్రసిద్ధ కవి గుఱ్ఱం జాషువా కుమార్తెగా, సంఘసేవకుడు గోపరాజు రామచంద్రరావు (గోరా) కోడలిగా, లవణానికి జీవన సహచరిగా, అన్నింటినీ మించి సాంఘిక సంస్కర్తగా చిరపరిచితులు ఆమె.



ఆస్తికురాలిగా జీవితం ప్రారంభించి, వాస్తవికత, సంఘ దృష్టి, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకున్న ఆమె నాస్తికురాలిగా మారారు. ప్రశ్నించే చైతన్యం, పరీక్షించే మనస్తత్వం, సమాజంలో అణగారిన ప్రజల అభ్యున్నతికి పాటుపడాలన్న తపన, దారిద్ర్యాన్ని, అసమానతలను తొలగించి తోటి మానవులకు తోడ్పడాలన్న ఆలోచన ఆమెను క్రొత్తపుంతలు తొక్కడానికి పురికొల్పాయి. తనలో నిహితమైన శక్తి సామర్థ్యాలను, సంఘ సంస్కరణాభిలాషను, సమాజ కళ్యాణ కార్యక్రమాలను పెంపొందించేందుకు ఆమె ముందడుగు వేశారు. స్టువర్టుపురం దొంగతనాలు వృత్తిగా జీవించిన కుటుంబాలను మంచి మార్గంలో పెట్టిన మనత హేమలతదే. హేమలతా లవణం (ఫిబ్రవరి 26, 1932 – మార్చి 20, 2008) గుంటూరు జిల్లా వినుకొండలో జాషువా మరియమ్మలకు 1932 సంవత్సరం ఫిబ్రవరి 26 న ఆఖరి సంతానంగా జన్మించారు.

ఆమె ప్రాథమిక, మాధ్యమిక విద్య గుంటూరులో సాగింది. మద్రాసు క్వీన్స్ కళాశాలలో బి.ఏ బంగారు పతక గ్రహీత. నాస్తికత్వం, ప్రజాస్వామ్య విలువలు, గాంధేయ వాదం తదితర విలువలకు కట్టుబడిన గోరా కుమారుడు లవణంతో ఆమె వివాహం జరిగింది. వర్ణభేదాలను అతిక్రమించి జరిగిన ఆమె వివాహం అప్పట్లో సంచలనం కలిగించింది. వినోబా భావే భూదాన యాత్రలో ఆయనతో పాటు చంబల్ లోయలో పర్యటించి బందిపోటు దొంగల్లో మానసిక పరివర్తన తెచ్చేందుకు కృషిచేశారు. 1961లో వాసవ్య విద్యాలయాన్ని స్థాపించి సమత, మమతల కోసం పాటు పడ్డారు. శ్రీకాకుళం, కృష్ణా జిల్లాల్లో ఆర్థిక సమతా మండలి అని సేవా సంస్థను స్థాపించి వెనుక బడిన వారిలో, నిమ్న కులాల్లో చైతన్యం కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. 1981లో కావలిలో 'నవవికాస్' అనే సంస్థను స్థాపించి దాని ద్వారా అణగారిన వర్గాలను ఆదుకొన్నారు. జోగినులను, వారి పిల్లలను ఆదుకోవడానికి 'సంస్కార్' చెల్లి నిలయం అనే సంస్థలు ఏర్పరచారు. అంధ విశ్వాసాలు 'బాణామతి' మహిళల జీవితాలను ధ్వంసం చేస్తోన్న వైనాన్ని గుర్తించి వాటిని ఆరోగ్య సమస్యగా గుర్తింప చేయడానికి కృషి చేశారు.

రెండు వేలకు పైగా జోగినులను సంస్కరించడమే కాక ప్రభుత్వం చేత వారికి పొలాలు ఇప్పించి, జోగినులకు వివాహాలు జరిపించారు. సంస్కార్ సంస్థను స్థాపించి, నిజామాబాదు జిల్లాలో జోగినీ వ్యవస్థ నిర్మూలణకు ఆమె చేసిన కృషి ఫలితంగా "ఎన్టీ రామారావు ప్రభుత్వం జోగినీ వ్యవస్థ నిర్మూలణ చట్టాన్ని" తెచ్చింది. వర్ణాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించారు. బాలికల కోసం నిజామాబాద్ జిల్లా, గాంధారి గ్రామంలో ప్రత్యేక పాఠశాల నిర్మించారు. చైల్డ్ ఎట్ రిస్క్ (సి.ఎ.ఆర్) పేరుతో దొంగలు, తాగు బోతులు, వ్యభిచార వృత్తిలో కూరుకు పోయిన వారి పిల్లల కోసం సంస్కరణ కేంద్రం స్థాపించారు.

"గోరా కోడలు కావడం తన జీవితంలో జరిగిన గొప్ప విషయం" అనేవారు హేమలత. అప్పటి వరకు ఇంటి బాధ్యతలు చదువుకి మాత్రమే పరిమితమైన ఆమె బయటి ప్రపంచాన్ని చూసింది లవణంతో కలిసి చేసిన యాత్రల్లోనే. అయితే, అతి తక్కువ కాలంలోనే సంఘసేవికగా మారి పోగలగడం వెనుక ఆమెలో ఉన్న దయా గుణం, స్పందించే హృదయం కారణాలు అంటారు.

జాషువా కావ్యాలు అందరికీ అందుబాటులో ఉండాలన్న దృఢసంకల్పంతో వాటన్నిటినీ ముద్రించారు. స్వయంగా పలు ప్రక్రియల్లో రచనలు చేశారు. అహింసా మూర్తులు – అమర గాథలు, నేరస్థుల సంస్కరణం, జీవన ప్రభాతం, జాషువా కలం చెప్పిన కథ, మా నాన్నగారు, జీవన సాగరం, అనుభవ తరంగాలు, నేరస్తుల సంస్కరణ, తాయెత్తు – గమ్మత్తు, మృత్యోర్మా అమృతంగమయ వంటి పలు రచనలు చేసిన ఆమె 'జీవన ప్రభాతం' నవలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం పొందారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఆత్మగౌరవ పురస్కారం, కర్ణాటక ప్రభుత్వం నుంచి దేశస్నేహి పురస్కారం, అమెరికా నుంచి ఎథీయిస్ట్ ఎచీవ్‌మెంట్ అవార్డు, 2003 సంవత్సరానికి రెడ్ అండ్ వైట్ బ్రేవరి అవార్డు, సావిత్రి పూలే అవార్డు వంటివి ఎన్నో పొందారు. ఆంధ్ర, నాగార్జున విశ్వ విద్యాలయాల సిండికేట్ మెంబరుగా పనిచేశారు. స్టూవర్టుపురం దొంగల పునరావాసం – సంస్కరణ దురాచారంపై హేమలతా లవణం విశేషంగా కృషి చేశారు. 1977 దివిసీమ ఉప్పెనలో బాధితులకు పునరావాస సేవలందించారు. 1979లో ప్రకాశం, నెల్లూరు, 1996 తూర్పుగోదావరి జిల్లా తుపాను విపత్తు సమయంలో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆమె సంఘ సేవికగా చేసిన కృషికి, రచనలకు తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్, తానా ఎచీవ్‌మెంట్, వరల్డ్ ఎచీవ్ మెంట్ అవార్డులు అందుకున్నారు. మాజీ ముఖ్య మంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు నుంచి తెలుగు ఆత్మగౌరవ అవార్డులు తీసుకున్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి నుంచి ఉగాది పురస్కారాన్ని, అంబేద్కర్ శతజయంతి సందర్భంగా భీమరత్న అవార్డును పొందిన ఏకైక మహిళ హేమలత. గుఱ్ఱం జాషువా ఫౌండేషన్ స్థాపించి దేశంలో తొమ్మిది మంది కవులకు పురస్కారాలు అందచేశారు. అండాశయపు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ విజయవాడలోని నాస్తిక కేంద్రంలో మార్చి 20, 2008న శాశ్వత నిద్రలోకి జారుకున్నారు హేమలతా లవణం.



–ఆర్కె సంగనభట్ల
9440595494

# రాజనీతి, రాజకీయ వ్యాపారం!

'రాజనీతిజ్ఞు'డంటే ఎవరు? రాజకీయ వ్యాపారి అంటే ఎవరు? "నేటి, రేపటి తరాల భద్రత, ప్రగతి కోసం పరిశ్రమించేవాడు రాజనీతిజ్ఞుడు! కేవలం రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం పాటుపడేవాడు రాజకీయ వ్యాపారి! 2014 నాటి తమ ఎన్నికల ప్రణాళికలో "వాతావరణం, మార్పులకు, కాలుష్యానికి గురి కాకుండా విస్తృత ఉపశమన చర్యలు చేపడతాం! పర్యావరణ రక్షణార్థం ప్రపంచ దేశాలతో, పర్యావరణ సంస్థలతో కలిసి పని చేస్తాం! బొగ్గు వగైరా ఖనిజాల పొదుపు, భద్రతల మేనేజ్‌మెంటు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం!" అని రాసుకొన్నది బిజెపి!.

కాని గద్దెనెక్కిన దగ్గర నుండి, తమ ఎన్నికల ప్రణాళికను పాటించకపోగా, యుపిఎ ప్రభుత్వం రూపొందించిన పర్యావరణ పరిరక్షణ చట్టాలకు తూట్లు పొడవటం ప్రారంభించింది బిజెపి ప్రభుత్వం! గతంలో జనావాసాలు, సున్నిత పర్యావరణ ప్రాంతాలకు



కనీసం 10 కి.మీ. దూరంగా కాలుష్య పరిశ్రమల్ని స్థాపించాలి అని వున్న చట్టాన్ని 5 కి.మీ. ఎడంగా స్థాపించవచ్చని సవరించారు. 2. సంప్రదింపుల ద్వారా స్థానికుల ఆమోదాన్ని, అటవీ పర్యావరణ వగైరా శాఖల నుండి క్లియరెన్స్ సర్టిఫికెట్లను పొందాకే ఆయా ప్రాజెక్టులు నెలకొల్పాలి అని యుపిఎ తెచ్చిన ఇఐఎ 206 నోటిఫికేషన్‌ను కొవిడ్ లాక్‌డౌన్‌లో చర్చించకుండానే స్వేచ్ఛగా పరిశ్రమలు నెలకొల్పుకొనేలా సవరించింది. 3. గతంలో పర్యావరణ హానికర పరిశ్రమల నెన్నింటినో తిరస్కరించిన ఎన్‌జిటి (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ) స్వయం ప్రతిపత్తిని నీరుగార్చేలా 2017లో దాని చట్టాన్ని సవరించారు. 4. దేశ రక్షణ, భద్రత, వ్యూహాత్మక ప్రాజెక్టులకు కేంద్రమే క్లియరెన్స్ ఇచ్చే చట్టం తెచ్చి పర్యావరణ రక్షణలో రాష్ట్రాల హక్కుల్ని కూడా లాగేసుకొన్నారు. 5. హిందువుల, హిందూ ధర్మాల పరిరక్షకులమంటున్న మోడీ బిజెపి ప్రభుత్వం 'వృక్ష రక్షతి రక్షితః" అన్న హైందవ ధర్మ విరుద్ధంగా' అడవుల్ని నరికి, పీకి, తగలేసి, గిరిజనులను తరిమేసి, కార్పొరేట్లు కోరుకున్నంత అడవిని 150 రోజుల్లోగా ఇచ్చేయాలన్న' చట్టాన్నీ తెచ్చారు!

ఒడిశాలో వేదాంత కంపెనీ వారి బాక్సైట్ తవ్వకాలను అడ్డుకొన్న వేలాది గిరిజనులకు నాయకత్వం వహించిన వారిని మావోయిస్టు ముద్రవేసి జైళ్లలో కుక్కారు. వాయు కాలుష్యాన్ని వెదజల్లుతున్న వేదాంత 'కాపర్' ఫ్యాక్టరీ మూసివేతకు ఉద్యమించిన తమిళనాడులోని తూత్తుకుడి గ్రామస్థుల్ని రోడ్డు మీదనే కాల్చేశారు. పర్యావరణ ఉద్యమకారిణి 'దిశరవి'ని దేశద్రోహ నేరం మోపి అరెస్టు చేశారు! మధ్యప్రదేశ్ సాల్ట్ ఫారెస్టులో బొగ్గు తవ్వకాలనడ్డుకొన్న ప్రియాపిళ్ళెని విదేశాలకెళ్ళకుండా అడ్డుకున్నారు. ఇలా పర్యావరణ చట్టాలకు తూట్లు పొడుస్తూ ఉద్యమాలను, ఉద్యమకారులను అణచివేస్తూ ప్రధాని మోడీ గత ఐదేళ్ళలో 409 చ.కి.మీ అటవీ భూముల్ని కార్పొరేట్లకు కట్టబెట్టారు. ప్రధానిగానే కాదు, ముఖ్యమంత్రిగా గుజరాత్‌లోనూ ఇలాగే చేశారు. తత్ఫలితంగానే మోడీ పాలనలో 2010లో 'అత్యంత కలుషిత రాష్ట్రంగా, 2012లో మిక్కిలి కలుషిత నదుల్లో గుజరాత్‌లోని మూడు నదులను ప్రకటించింది కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి. మోడీ హయాం 2018లో ప్రపంచ అత్యంత కలుషిత 20 నగరాలలో 15 భారత నగరాలేనని 'ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ఇండెక్స్' అంటే ప్రపంచ పర్యావరణ పరిరక్షణ సూచికలో 180దేశాల్లో భారత్‌కు 177వ స్థానం దక్కింది! అంతేకాదు, అటవీ భూముల్లో 30% చెట్లు అదృశ్యమైనట్లు 2020జనవరిలో అడవుల పరిస్థితిని తెలిపే నివేదిక వెల్లడించింది. పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రధాని మోడీ చిత్తశుద్ధికి నిదర్శనాలు.

హరిత హారం : గీత 13 28 "విశ్వమంతటా ఈశ్వరుడు సమంగా నిల్చి వుండుటను చూడగలిగిన జ్ఞాని దేనిని హింసించినా ఈశ్వరున్ని హింసించినట్లని గ్రహించగలడు" ఉదా: ప్రాణి మనుగడకు వివిధ అవయవాల రూపంలో దేహమంతటా నిలిచినట్లే జీవుల మనుగడ కోసం భూమి అంతటా సముద్రాలు, కొండలు, అడవులు, నదులు, చెరువులు, పొలాలు, నివాసాల రూపంలో నిలిచియున్నాడు ఈశ్వరుడు! దీన్నే ప్రకృతి సమతూకమన్నారు శాస్త్రజ్ఞులు! ఈ సమ తూకాన్ని కాపాడుకుంటుండాలన్న గీత ప్రబోధాన్ని పాటిస్తున్న నేతలలో ప్రథముడు కెసిఆర్!ఉదా: 33.3 % వుండాల్సిన అడవులు, విచక్షణా రహితంగా నరికినందున తెలంగాణలో 19%కి పతనమైనట్లు సర్వేల ద్వారా గుర్తించారు కెసిఆర్ !అడవులు తరిగితే ఆ మేరకు వర్షాభావం, వాయు కాలుష్యం, భూతాపం, భూకంపాలు మొ? ప్రమాదాల బారిన పడతారు ప్రజలని గ్రహించిన కెసిఆర్ 'వృక్ష రక్షతి రక్షితః!" అంటూ ప్రజలను, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులను ప్రోత్సహిస్తూ ఇళ్ళ ముందు, చేల గట్లు మీద, రోడ్ల పక్కన, కార్యాలయాల చుట్టూ, ఖాళీ ప్రదేశాలలో ఏడేళ్లలో 4.5 కోట్ల మొక్కల్ని నాటించారు. వాటికి వేసవిలో ట్యాంకర్ల ద్వారా నీళ్లు పోయించి, కంచె వేయించి వృక్షాలుగా ఎక్కదీశారు! అడవుల్లోనూ ఖాళీలున్న చోటల్లా పండ్ల చెట్లను నాటించారు. అవి కాపు రాగానే గ్రామాలలోని కోతులన్నీ అడవి బాట పట్టినయ్. ఆ పండ్ల చెట్లే నేడు 'మంకీ ఫుడ్ కోర్టులుగా' మారినయ్. అడవుల రక్షణార్థం వాటి చుట్టూ కందకాలు తీయించి, బయటి పశువులు అడవుల్ని మేయకుండా చేశారు. కందకాలలోని నీళ్ళు అడవి జంతువులకు త్రాగునీరైంది! ఈ 'హరిత హారాన్ని' నిరంతర ప్రక్రియగా రూపొందించే సంకల్పంతో గ్రామ గ్రామాన నర్సరీలను పెంపొందింప చేస్తున్నారు.

# కోతుల బెడదతో ప్రజల ఆందోళన

### పళ్ల మొక్కల పెంపకం ద్వారా ఉపశమనం
### అటవీ ప్రాంతాల్లో ప్రత్యేకంగా చెట్ల పెంపకం

కోతుల బెడద నివారించేందుకు అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలు



పెంచాలని, కోతులను అడవులకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. కోతులు పట్టేవారిని ప్రోత్సహించి వారికి ఉపాధి కల్పిస్తే గ్రామాల్లో బెడద ఉండదని అంటున్నారు. అలాగే పంటపొలాలకు కూడా నష్టం ఉండదని అంటున్నారు. అయితే కోతులకు అడవుల్లో ఆవాలసాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. వివిధ రకాల పండ్ల మొక్కలను నాటి గ్రామాల్లో కోతులకు ఆవాసం లేకుండా చేయాలి. అడవుల్లో నేరేడు, సీతాఫలం, వెలగ, రేగు, మారేడు వంటి పండ్ల మొక్కలు నాటాలనిని చెప్పారు. ఇదిలావుంటే అడవుల్లో కోతులకు అకూల వాతావరణం కల్పించి మొక్కలను పెంచుతున్నామని అధికారులు అంటున్నారు. ఏరియాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు పెంచుతున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్స రీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సరీలు పని చేస్తున్నాయని, అటవీ నర్సరీలు ఉన్న గ్రామ పంచా యతీలు మినహాయించి మిగతా పంచాయతీల్లో నర్సరీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కొక్క నర్సరీకి జనాభా, ఇళ్ల సంఖ్య ఆధారంగా 25 వేల నుంచి లక్ష మొక్కలు పెంపకానికి లక్ష్యాలను నిర్దేశిరచినట్లు వివరించారు. అటవీ శాఖకు 40 లక్షలు, గ్రామ పంచాయితీల నుంచి 98 లక్షలు చొప్పన హరితహారం కార్యక్రమానికి మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల్లో 25 శాతం అటవీ పండ్ల మొక్కల పెంపకాన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా హరితహారం ద్వారా మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.

# ఎసిబికి చిక్కిన అవినీతి పంతులమ్మ

**ఖమ్మం,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** విద్యాబుద్ధులతో పాటు జీవిత పాఠాలు నేర్పే పంతులమ్మ అవినీతికి పాల్పడి ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడింది. ఖమ్మం జిల్లా మధిర ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయింది. మనబస్తీ-మన బడిలో చేపట్టిన అభివృద్ధి పనులకు గాను గుత్తేదారు వద్ద హెచ్‌ఎం లంచం డిమాండ్ చేసింది. దీంతో ఆ గుత్తేదారు హెచ్‌ఎంపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు శనివారం హెచ్‌ఎం శ్రీదేవికి రూ. 25 వేలు ఇస్తుండగా అక్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు దాడులు చేశారు. హెచ్‌ఎం వద్ద ఉన్న రూ. 25 వేలను స్వాధీనం చేసుకుని ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమెపై అవినీతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# యూనిటీతో ఏదైనా సాధించవచ్చు

## హర్ష్ గోయెంకా ట్విట్టర్లో వీడియో పోస్ట్

**ముంబై,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** యూనిటీ ఏ రంగంలోనైనా టీం వర్క్ ఉంటే అద్భుతమైన ఫలితాలు వస్తాయి. యూనిటి లేకుంటే రాణించడం చాలా కష్టం. అందుకే ఐక్యమత్యమే మహాబలం అన్నారు పెద్దలు. అయితే యూనిటి గురించి లేటెస్ట్ గా ప్రముఖ బిజినెస్‌మెన్ హర్ష్ గోయెంకా తన ట్విట్టర్లో పోస్ట్ చేసిన ఓ వీడియో ఇపుడు వైరల్‌గా మారుతోంది. ఈ వీడియోలో పదుల సంఖ్యలో గొంగళి పురుగులు వెళుతున్నాయి. ఒకదానితో ఒకటి అతుక్కుని వేగంగా పోతున్నాయి. విడిగా అయితే ఈ గొంగళి పరుగులు నెమ్మదిగా వెళ్తాయి. ' ఇది గొంగళి పురుగుల గ్రూప్, రోలింగ్ స్వార్మ్ అని పిలువబడే నిర్మాణంలో కదులుతుంది. గొంగళి పరుగులు విడిగా కంటే కలిసి ఎక్కువ వేగంగా వెళ్లగలవు . ఇదే ఐక్యమత్య బలం అంటే ' అని హర్ష్ గోయెంక్ ట్వీట్ చేశారు. దీనికి వేలాది మంది అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.



# ఓట్ల కోసమే కంటివెలుగు

## ప్రభుత్వ తీరుపై బండి మండిపాటు

**జనగాం,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** కంటి వెలుగు పేరుతో సీఎం కేసీఆర్ వ్యాపారం చేస్తుండని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. ఓట్ల కోసమే ఈ పథకం ప్రారంభించారన్న ఆయన.. అందుకే 18 ఏండ్లు దాటినవారికే కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రజల కన్నా ముందు సీఎం కేసీఆర్ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ హయాంలో తాగేందుకు గుక్కెడు నీళ్లు లేకపోయినా, వాడవాడలా బెల్టు షాపులు మాత్రం ఉన్నాయని బండి సంజయ్ మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు కానీ కేసీఆర్ ఇంట్లో మాత్రం అందరికీ ఉద్యోగాలున్నాయని విమర్శించారు. సంక్షేమ పథకాలకు పైసల్లేవంటున్న ముఖ్యమంత్రి.. కవితకు దొంగ సారా తయారీకి రూ. 100 కోట్ల పెట్టుబడి మాత్రం పెట్టాడని ఆరోపిం చారు. కేంద్రం ఇస్తున్న సంక్షేమ పథకాలను మేమే ఇస్తున్నమని ముఖ్యమంత్రి ప్రచారం చేసుకుంటున్నారని బండి సంజయ్ ÷ర్ అయ్యారు. కేసీఆర్ పార్టీ ధనికుల పార్టీ అయితే బీజేపీ పేదల పార్టీ అని, నాయకులకు తయారు చేసేందుకే బీజేపీ కార్నర్ మీటింగ్ లు నిర్వహిస్తోందని స్పష్టం చేశారు.



## పేదరిక నిర్మూలనే

# లక్ష్యంగా కెసిఆర్ ప్రభుత్వం

## బలహీన వర్గాలకు అనేక ఉచిత పథకాలు - మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి ఫిబ్రవరి 25 (ప్రజా మంటలు):** గంగపుత్రుల సంక్షేమం, ఆర్థిక స్వావలంబనకై ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా కఅషి చేస్తుందని,అన్ని వర్గాల ప్రజల బాగోగులే లక్ష్యంగాతెలంగాణ రాష్ట్రం ముందుకు వెళ్తుందని అని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. అనేక యేళ్లుగా పేదరికాన్ని అనుభవిస్తున్న గంగపుత్రులు,ముదిరాజ్ కులస్తుల ఆర్థిక స్వావలంబన ధ్యేయంగా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు..రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46 వేల చెరువులకు మరమ్మతులు చేయడంతో పాటు ప్రతి ఏడు చెరువులో చేప పిల్లలను వదలడం అలాగే ఫిష్ మార్కెట్ ల నిర్మాణాలు చేపట్టడం వ్యాపార నిర్వహణ కోసం ఐస్ బాక్స్ లతో కూడిన మోపెడ్ లు,అయిశ్చర్ వ్యాన్ లు,వలలు అందించడం గొప్ప విషయమని కొనియాడారు ఇవన్నీ పూర్తి ఉచితంగా ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రమే అని స్పష్టంచేశారు. ధర్మపురిలో సంక్షేమశాఖ మంత్రి



కొప్పుల ఈశ్వర్ పలు అభివఅద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. 4 కోట్ల 67 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో చేపట్టిన పలు పనులకు శ్రీకారం చుట్టారు..మొదట సీపీడబ్ల్యూఎస్ పథకం కింద కోటి రూపాయలు ఎస్డీఎఫ్ నిధులతో ప్రత్యేక మరమ్మతులతో పూర్తయిన కమలపూర్ ఫిల్టర్ బెడ్ నుండి ధర్మపురి పట్టణానికి వచ్చే త్రాగునీటి సరఫరాను ప్రారం భించారు..అలాగే పిడబ్ల్యూడీ రహదారి నుండికోరాండ్లపల్లె గ్రామ రింగ్ రోడ్డు కు కోటి 40 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో నిర్మించ తలపెట్టిన బీటీ రోడ్ కి భూమి పూజ చేశారు.పట్టణంలో 17లక్షలతో నిర్మించనున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంపౌండ్ తో పాటు మార్కెట్ యార్డ్ సమీపంలో 2కోట్ల ఎస్డీఎఫ్ నిధులతోఅంబేద్కర్ విజ్ఞాన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు..అంతకుముందు ఆయన టెంపుల్ సిటీ నిర్మాణం లో భాగంగా గోదావరి నది తీరం లో 25 లక్షల క్షేత్ర అభివఅద్ధి నిధులతో గంగమ్మ తల్లి దేవాలయ నిర్మాణంకు శంకుస్థాపన చేశారు.

ఈకార్యక్రమాలలో జెడ్పి చైర్ పర్సన్ దావా వసంత,డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల.శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్పయాసం సంగీ సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, పాల్గన్నారు..

ముంబైలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఘనస్వాగతం పలికిన మహారాష్ట్ర బీఆరేస్ నాయకులు కార్యకర్తలు.



# పల్లెప్రగతి నిరంతర పక్రియ

## ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు కృషి

## అధికారులకు సూచించిన పంచాయతీరాజ్ సెక్రటరీ

**కరీంనగర్,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** పల్లెప్రగతి నిరంతర పక్రియ అని.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధన కోసం అధికారులు నిరంతరం కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అధికారులు నిరంతరం కృషి చేయాలన్నారు. స్వచ్ఛభారత్‌లో దేశంలో కరీంనగర్ జిల్లా టాప్‌లో ఉన్నందుకు అభినందించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏపీవో, ఏపీఎం, ఎంపీడీవో, డీపీవో, మున్సిపల్ కమిషనర్లు, డీఆర్డీవో అధికారులతో ప్లలె ప్రగతిపై నిర్వహించిన సమావేశంలో సందీప్ కుమార్ సుల్తానియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ.. అధికారులు ప్రతి రంగంలో బాగా పనిచేస్తేనే అనుకున్న లక్ష్యాలు సాధించే అవకాశం ఉందన్నారు. ప్లలె ప్రగతి నిరంతర పక్రియ అన్నారు. గ్రామాల్లో శుభ్రత, పచ్చదనం, 24/7 నీటి సరఫరా లక్ష్యంగా ప్లలె ప్రగతి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలనే ధ్యేయంతో గ్రామాల్లో డంపింగ్ యార్డ్, ట్రాక్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలను క్లీన్ అండ్ క్లీన్‌గా ఉంచి భవిష్యత్ తరాలు రోగాలను బారిన పడకుండా చూడాలన్నారు. ఇంట్లో,ఇంటి బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాల్లో మార్పు వచ్చే దిశగా పనిచేయాలన్నారు. పల్ఎలె ప్రగతి కార్యక్రమం చేపట్టకముందు గ్రామాల పరిస్థితి ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉంది అనే మార్పు కనబడాలి అన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి డంపింగ్ యార్డ్లకు తరలించి వర్మి కంపోస్టు తయారు చేయాలన్నారు. పంచాయతీ రాజ్ సిబ్బంది ప్రతిరోజు గ్రామ పరిసరాలను పరిశీలించాలన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశిరచిన లక్ష్యాల సాధన కోసం అధికారులకు స్పష్టత ఉండాలన్నారు. గ్రామాల్లో మెరుగైన సేవలు అందించేందుకు 9300 పంచాయతీ సెక్రెటరీలను ప్రభుత్వం నియమించిందని, వారు బాగా పనిచేస్తున్నందునే ప్రభుత్వం వారి వేతనం రూ.15000 నుండి రూ. 30 వేలకు పెంచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్లలె ప్రగతి బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్ మిషన్




కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా దేశంలోనే మంచి స్థానంలో నిలిచిందని తెలిపారు.

పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా జిల్లాలో చేపట్టిన ప్లలె ప్రగతి కార్యక్రమాలు వివరాలను కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీకి వివరించారు. ఈ సమావేశంలో జేసీ ఆర్డీ ప్రదీప్ శెట్టి, అదనపు కలెక్టర్ గరీమగర్వాల్, జిల్లా పరిషత్ సీఈవో ప్రియాంక, అసిస్టెంట్ కలెక్టర్ లెనిన్ టోప్పో, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, డీఆర్డీవో శ్రీలత, ఎంపీడీవోలు, ఏపీవోలు, ఎంపీఓలు, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

# ఒకే అమ్మాయితో స్నేహితుల ప్రేమాయణం

## యువతి కోసం స్నేహితుడి దారుణ హత్య

## ఆలస్యంగా వెలుగు చూసిన హత్యోదంతం

**నల్లగొండ,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** తాను ప్రేమిస్తున్న యువతితో చనువుగా ఉంటున్నాడని ఓ యువకుడు తన స్నేహితుడినే అత్యంత కిరాతకంగా హత్య చేశాడు. కిరాతకంగా చంపి నిర్మానుష్య ప్రదేశంలో పడేశాడు. ఏమీ ఎరుగనట్లుగా మళ్లీ అందరితో కలిసి తిరగాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..

నాగర్ కర్నూల్ జిల్లా చారుకొండ మండలం సిరిసనగండ్లకు చెందిన నవీన్ (22) నల్గొండ లోని ఎంజీ యూనివర్సిటీ పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. అదే కళాశాలలో చదువుతున్న హరి, నవీన్ మంచి మిత్రులు. అయితే, వీరిద్దరూ ఒకే అమ్మాయిని ఇష్టపడ్డారు. ఈ విషయమై ఇద్దరి మధ్య గత కొన్ని రోజులుగా విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో నవీన్‌ను ఎలాగైనా అడ్డుతొలగించుకోవాలని భావించిన హరి.. ఈనెల 17న ఉదయం పార్టీ చేసుకుందామని హైదరాబాద్ అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసు స్టేషన్ పరిధిలోని తన స్నేహితుడి రూమ్‌కు నవీన్‌ను రమ్మన్నాడు. పార్టీలో ఇద్దరి మధ్య గొడవ చోటు చేసుకుంది. ఈ విషయాన్ని నవీన్.. తన తండ్రి శంకరయ్యకు ఫోన్ చేసి జరిగిందంతా చెప్పాడు. దీంతో శంకరయ్య హరితో మాట్లాడటంతో గొడవ సద్దుమణిగింది. ఆ తర్వాత నుంచి నవీన్ కనిపించకుండా



పోయాడు. దీంతో నవీన్ తండ్రి శంకరయ్య ఈనెల 22న నార్కట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఎంజీయూలో విద్యార్థులు, హరి స్నేహితులను విచారించారు. ఈ నెల 22న సాయంత్రం నుంచి హరి ఫోన్ స్విఛ్ఛాఫ్ రావడంతో వారి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి పోలీసులు అతని గురించి ఆరా తీశారు. దీంతో హరి శుక్రవారం రాత్రి అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. తన ప్రియురాలిని నవీన్ ఎక్కడ దక్కించుకుంటాడో అన్న అసూయతోనే విచక్షణారహితంగా కొట్టి హత్య చేశానని ఒప్పుకున్నాడు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతంలో పడేసిన నవీన్ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.నల్గొండ ఎంజీ యూనివర్సిటీకి చెందిన నవీన్ హత్య కేసులో దర్యాప్తు కొనసాగుతోందని డీసీపీ సాయి పేర్కొన్నారు. ఇప్పటికే నిందితుడు హరిహరకృష్ణ ను అరెస్ట్ చేశామన్నారు. సాంకేతిక ఆధారాలతో కేసును విచారణ చేస్తున్నామన్నారు. హత్యలో ఎవరెవరు పాల్గొన్నారనేది తేలాల్సి ఉందని తెలిపారు. ఇది ఒక పథకం ప్రకారం చేసిన హత్యగా కనిపిస్తోందన్నారు. నవీన్‌ను అతి కిరాతకంగా నిందితుడు హరిహరకృష్ణ పొడిచి చంపేశాడు. ఇందులో అమ్మాయి పాత్ర ఎంత వరకు ఉందో విచారిస్తున్నామన్నారు. నవీన్, హరిహరకృష్ణ ఇద్దరూ మంచి స్నేహితులన్నారు. తమ కన్న కొడుకులా చూసుకున్న హరిహరకృష్ణ తమ కుమారుడిని ఇంత దారుణంగా హతమారుస్తాడని భావించ లేదని నవీన్ తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరుబాట

## 18 నుంచి బస్సుయాత్రకు సిపిఎం సన్నాహాలు

**నల్లగొండ,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా తెలంగాణలో మార్చి 18నుంచి బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. ఇతర దేశాల్లో దోచిపెట్టిన నల్లధనాన్ని తీసుకొస్తానని ఇచ్చిన హామీని మర్చిపోయి తిరిగి రూ.14 లక్షల కోట్ల రాయితీని బడా పెట్టుబడిదారులకు ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. ఉపాధి హామీ పథకానికి భారీగా నిధులు తగ్గించడం దుర్మార్గమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కన్నుసన్నలలో నడుస్తుందని, హిందుత్వ పేరుతో రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. గుజరాత్‌లో ఏడుసార్లు అధికారంలోకి వచ్చినా కాని అక్షరాసత్యలో ఆ రాష్ట్రం ఇంకా వెనకబడి ఉందని ఆరోపించారు.

అధికారంలోకి రావడానికి ఇతర రాజకీయ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేయడం బీజేపీకి పరిపాటిగా మారిందని విమర్శించారు. మతోన్మాద ఆర్ఎస్ఎస్, బీజేపీ రాజకీయాలను ఓడించాల్సిన అవసరం కమ్యూనిస్టు పార్టీలకు, ప్రజాతంత్ర శక్తులకు ఉందని అన్నారు. బస్సు యాత్రలో గ్రామ గ్రామాన బీజేపీ విధానాలను ఎండగడుతూ ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

మార్చి 1న మిర్యాలగూడలో జరిగే భారీ బహిరంగ సభకు అఖిల భారత నాయకురాలు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బృందాకరత్, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం తదితరులు హాజరవుతు న్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య బండ శ్రీశైలం పాలడుగు నాగార్జున నాగిరెడ్డి, సిహెచ్ లక్ష్మీనారాయణ కందాల ప్రమీల పాలడుగు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శప్రాయం

## పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాలశాఖ మంత్రి కమలాకర్ అన్నారు. శనివారం కరీంనగర్ పట్టణం సప్తగిరి కాలనీ సేవాలాల్ మందిరంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ అనునిత్యం బంజారాల అభివృద్ధి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి సేవాలాల్ అని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రభుత్వ ఆధ్వర్యంలోనే సంత్ సేవాలాల్ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గిరిజనుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో పని చేస్తున్నారని పేర్కొన్నారు. జంతు హింస వద్దని, హిందూ ధర్మం కోసం దేశమంతా ప్రచారం చేసిన మహనీయుడని కొనియాడారు. సేవాలాల్ మందిరం, భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.30 లక్షల కేటాయించిందని ప్రొసీడింగ్స్ కాపీని బంజారా నాయకులకు అందజేశారు. ఇంకా



అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి తెచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. బంజారాలు నిర్వహించిన హోమం కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరి శంకర్, కార్పొరేటర్ దిండిగాల మహేశ్, చింతకుంట ఎంపీటీసీ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విషమంగానే ప్రీతి ఆరోగ్య పరిస్థితి

## ఎక్మో సపోర్ట్‌తో వెంటిలేటర్ పై చికిత్స

## హెల్త్ బులిటెన్ విడుదల చేసిన నిమ్స్

**హైదరాబాద్,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** వరంగల్ కాకతీయ వైద్య కళాశాల విద్యార్థిని డాక్టర్ ప్రీతి ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు తెలిపారు. ఈ మేరకు ప్రీతి హెల్త్ బులిటెన్‌ను నిమ్స్ హాస్పిటల్ వైద్యులు విడుదల చేశారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు తెలిపారు. నాలుగు రోజులుగా ప్రీతికి చికిత్స జరుగుతోంది. అయినా ఆమె పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. ఇంకా ఎక్మో సపోర్ట్‌తో వెంటిలేటర్ పై ఉంచి ప్రీతికి చికిత్స అందిస్తున్నట్టు వైద్యులు తెలిపారు. ప్రీతిని కాపాడేందుకు తీవ్రంగా యత్నిస్తున్నామని వైద్యులు తెలిపారు. ఈ మేరకు డీఎంహెచ్‌వోకు వైద్యుల బృందం నివేదికను అందజేసింది. ప్రీతి ఆత్మహత్యాయత్నంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ కేసు నమోదు చేసింది.

కాగా.. ప్రీతిని రక్షించేందుకు నిమ్స్ వైద్యులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. న్యూరాలజీ, జనరల్ ఫిజీషియన్, కార్డియాజిస్టుతో కూడిన ఐదుగురు వైద్యుల బృందం నిరంతరం పర్యవేక్షిస్తోంది. ప్రీతి మత్తు ఇంజెక్షన్ తీసుకుంది. దీని ప్రభావం శరీరంలోని భాగాలపై విపరీతంగా ఉంటుంది. ముఖ్యంగా బ్రెయిన్ పై మత్తు ఇంజెక్షన్ ప్రభావం ఎక్కువగా పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రీతికి మెరుగైన వైద్యం కోసం వరంగల్ నుంచి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో దాదాపు మూడు సార్లు ప్రీతి గుండె ఆగిపోయింది. వెంటనే సీపీఆర్ చేసి మళ్లీ గుండె కొట్టుకునేలా వైద్యులు చేశారు. నిమ్స్‌కు చేరుకున్న అనంతరం ప్రీతికి పూర్తిగా వెంటిలేటర్, ఎక్మోపైనే చికిత్స కొనసాగుతోంది. అయితే డాక్టర్ ప్రీతి కేసులో పోలీసులు పురోగతి సాధించారు.




నిందితుడు సైఫ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.

సైఫ్ కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. న్యాయమూర్తి ఆదేశాలతో నిందితుడిని ఖమ్మం జైలుకు తరలించారు. ఈ రోజు తెల్లావారుజామున మ్టటెవాడ పోలీసులు సైఫ్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేశారు.

# సెల్‌టవర్ల కేబుల్ వైర్ల చోరీ

## ముగ్గురు నిందితుల అరెస్ట్

**నల్లగొండ,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** సెల్ టవర్లకు ఉపయోగించే కేబుల్ వైర్లను చోరీ చేస్తున్న ముగ్గుర్ని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.40 లక్షల విలువ గల మెటీరియల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

నల్గొండ జిల్లా ఎస్పీ అపూర్వరావు వెల్లడించిన వివరాల ప్రకారం.. చోరీ కేసుల్లో ముగ్గురు నిందితులపై మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదైందని చెప్పారు. అరెస్ట్ అయిన ముగ్గుర్ని రిమాండ్ కు తరలించామన్నారు. ఈజీ మనీకి అలవాటు పడ్డ యువకులు టెక్నాలజీని ఉపయోగించి..రాత్రి వేళల్లో కేబుల్ వైర్లను చోరీ చేస్తున్నారని తెలిపారు. దొంగతనం చేసిన వైర్లను అమ్మి.. వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నారని వెల్లడించారు. దొంగతనం కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా అతి త్వరలోనే పట్టుకుంటామని జిల్లా ఎస్పీ అపూర్వరావు చెప్పారు.

# అధికార పార్టీ నేతల ఇసుక, మట్టి మాఫియా

## ముగ్గురు ఎమ్మెల్యేల 3500 కోట్ల ఆదాయం

## బిఎస్పీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఆరోపణ

**నల్లగొండ,ఫిబ్రవరి25(ప్రజామంటలు):** బిఎస్పీకి వస్తున్న ఆదరణ చూసి మిగతా పార్టీలు భయపడుతున్నాయని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. అధికార పార్టీ ఇసుక, మట్టి మాఫియా, గుండాగిరి, కబ్జాదారులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామనని స్పష్టం చేశారు. ఇసుక మాఫియాతో నకిరేకల్, నల్లగొండ, తుంగతుర్తి నియోజకవర్గాలకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు దాదాపు రూ.3500 కోట్లు అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. ఇదంతా సీఎం కేసీఆర్ కు తెలియకుండా జరుగుతుందా..? ఇందులో సీఎం వాటా ఎంతో చెప్పాలి..? అని డిమాండ్ చేశారు. రాష్టంలో పేద ప్రజలకు చెందాల్సిన కోట్ల రూపా యలను ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రజా సమస్య లపై మాట్లాడితే పీడీ యాక్టు వంటి కేసులు ెప డ ం తా వ ం ని బె ది రి న స్తు న్నా ర ని ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల



పట్టణ కేంద్రంలో బీఎస్పీ నియోజకవర్గ రాజకీయ చైతన్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యుడు, బీఎస్పీ జాతీయ కో ఆర్డినేటర్ రాంజీ గౌతమ్, రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ మంద ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ధరణి పోర్టల్‌ను అడ్డు పెట్టుకొని అసైన్డ్ భూములను కబ్జా చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. 20 ఏళ్లు పూర్తయినా ఇప్పటికీ బ్రాహ్మణవెళ్ళంల ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ కు సిద్ధిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాల మీద ఉన్న ప్రేమ నల్లగొండ జిల్లా మీద ఎందుకు లేదన్నారు. పెండింగ్ ప్రాజెక్ట్ గురించి సీఎం కేసీఆర్ ను అడిగే దమ్ము లేని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ర్యాగింగ్‌తో దళిత బిడ్డలు చదువుకు దూరం అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడ్డ, మరణించిన విద్యుత్ కార్మికుల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై త్వరలో బీఎస్పీ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. దళిత, ఆదివాసీ, పేద ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బీఎస్పీ మాత్రమే అని ఆ పార్టీ రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్ అన్నారు.

రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లోనూ బీఎస్పీ పార్టీ విస్తరిస్తోందని చెప్పారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ సీఎం కేసీఆర్ మాట తప్పారని మండిపడ్డారు. రిజర్వేషన్ ప్రకారం రాష్ట్రంలో ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం, విగ్రహాలు పెట్టడం గొప్ప కాదన్న రాంజీ గౌతమ్.. అండేడ్కర్ ఆశయాలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కురుకుపోయిందని ఆరోపించారు. 2024లో రాష్ట్రంలో బీఎస్పీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలందరూ బీఎస్పీ వైపే ఉన్నారని చెప్పారు.

## హాత్ సే హాతో జోడో పాదయాత్రను విజయవంతం చేయాలి

**సైదాపూర్ ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లాలో వచ్చే నెల మొదటి వారంలో జరిగే హాత్ సే హాతో జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం బొమ్మకల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎరుకొండ రాజేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బొమ్మకల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏరుకొండ రాజేష్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాదయాత్ర బీఆర్ఎస్ బీజేపీ పార్టీ అవినీతి అక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల రైతుల విద్యార్థుల కష్టాలు తెలుసుకుంటూ ఈ దోపిడీ ప్రభుత్వాలు ఏ విధంగా మోసం చేస్తున్నాయో ప్రజలకు వివరంగా చెప్పుతూ మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల పథకాలు



ఇస్తామని చెప్పి ప్రజల భరోసాతో రేవంత్ రెడ్డి పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ పాదయాత్రలో రైతులు విద్యార్థులు యువకులు కార్మికులు కవులు కళాకారులు అందరూ వేల సంఖ్యలో అభిమానులు వ్యతిరేక విధానాలు బీజేపీ బీఆర్ఎస్ ప్రభుత్వాలకు కండ్లు తెరిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోంకట పవన్ వేముల, శ్రీకాంత్ వేముల శ్యామ్, వినోద్, అర్జున్ కిట్టు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్‌కు ఎంపికైన మానస విద్యార్థులు

**జగిత్యాల ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** ఆల్ ఇండియా స్థాయిలో జరిగిన సైనిక్ స్కూల్ అర్హత పరీక్షలో మానస స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రజితా రావు పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో అల్




ఇండియా స్థాయిలో సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ పరీక్ష జరిగిందని ఇందులో వేలాది మంది విద్యార్థులు సీటు కోసం గత నెల అర్హత పరీక్ష రాశారన్నారు. మానస స్కూల్ నుంచి మ్యాకల సుహాన్ (261/300), రాగిల్ల విశ్వతేజ (256/300) రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ఇది జగిత్యాల జిల్లాలో ప్రభంజనం అని రజితా రావు పేర్కొన్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిన మ్యాకల సుహాన్, రాగిల్ల విశ్వతేజలను ప్రిన్సిపాల్ రజితా రావు, డైరెక్టర్లు బి. శ్రీధర్ రావు, బి.హరిచరన్ రావు, జే. మౌనికా రావు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి హరీష్ రావు

**హుస్నాబాద్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం



మిర్జాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ , వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.... హుస్నాబాద్ ను తనదైన శైలిలో ఎంఎల్ఏ సతీష్ కుమార్ అభివృద్ధి చేసుకుంటున్నాడని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వచ్చిందంటే.. ఎమ్మెల్యే సతీష్ కుమార్ పట్టుదల వల్లే సాధ్యమైంది. పేదల కోసం ఈ ప్రాంత ప్రజలకు మంచి వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందని అలాగే మిర్జాపూర్ కు నూతన ముదిరాజు సంఘ భవనంతో పాటు బిటి రోడ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమం జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానస, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వస్తువులు పంపిణీ చేసిన చైర్మన్ పుట్ట మధు

**మహాదేవపూర్ ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** పలిమెల మండలం పంకేన గ్రామంలోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో శ్రేయోభిలాషి సేవ ట్రస్ట్ మరియు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆట వస్తువులను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంథని నియోజకవర్గం బీ ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పెద్దపల్లి



జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ జిల్లా యువ నాయకులు జక్కు రాకేష్ పాల్గొన్నారు. అనంతరం పంకేనా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమ్ముల రంజిత్ వార్డ్ మెంబర్ ఎర్లీ సుధాకర్ శ్రీను కమ్మల కమలాకర్ మద్దెల వెంకటి వారితోపాటు సుమారు 20 మంది పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ జిల్లా యువ నాయకులు జక్కు రాకేష్ ల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## మెడికో 'ప్రీతి' దోషులను కఠినంగా శిక్షించాలి

◆ గిరిజన సంఘాల ఐక్యవేదిక డిమాండ్

**జనగామ ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** కాకతీయ మెడికల్ కాలేజీలో పీజీ చదువుతున్న విద్యార్థిని ధరావత్ ప్రీతి ఆత్మహత్యయత్నానికి కారణమైన సీనియర్ విద్యార్థి సైఫ్ అలీని కఠినంగా శిక్షించాలని, అతని సర్టిఫికెట్ రద్దు చేయాలని, ఇకముందు ఇలాంటి చర్యలకు పాల్పడాలంటే భయపడేలాగా కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేశాయి. శనివారం అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని అన్ని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అజ్మీర స్వామి నాయక్, రెండో వార్డ్ కౌన్సిలర్ అనిత బికోజి నాయక్,ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు భూక్యా వాసు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు లకావత్ నరేష్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధర్మభిక్షం, ఏఐబిఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు హరిలాల్ నాయక్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థినిలు చదువుకు దూరంగా ఉన్న సందర్భంలో ఈ మధ్యకాలంలోనే ఉన్నత చదువులు చదువుతూ బయట ప్రపంచంలోకి వస్తున్న ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరం. దేశం అమృత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో విద్యను అభ్యసిస్తున్న గిరిజన అమ్మాయి పట్ల సీనియర్ పెట్టే వేధింపులు భరించలేక తన జీవితకాలంలో కొన్ని వేల మందికి ప్రాణాలు పోయాల్సిన ఒక డాక్టర్ ఈ రకంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం ప్రాణాలకు తెగించడం చాలా బాధాకరం. నిన్న వరంగల్ సిపి గారు మాట్లాడుతూ అమ్మాయి పట్ల చాలా ర్యాగింగ్ జరిగిందని, తను ప్రాథమిక విచారణలో తేలిందని చెప్పడం జరిగింది ఇలాంటి సందర్భంలో ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యుల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా హెచ్వోడీ



ప్రిన్సిపాల్ మీద కూడా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిస్థితి ఏ ఆడపిల్లకు రావద్దు అంటే ఈ సంఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని అలాగే ఈ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన అధ్యక్షుడు శంకర నాయక్, గిరిజన సంఘం నాయకులు చందు నాయక్,నాగేందర్ నాయక్, కీమా నాయక్, జిసిసి మాజీ చైర్మన్ మోహన్ గాంధీ నాయక్, లచ్చిరాం భగవాన్ శివరాం, శారద, సావిత్రి, సరస్వతి, మంజుల రాజమణి, దేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలొస్తేనే అభివృద్ధి అనే బాట

● బీఆర్ఎస్‌పై మండిపడ్డ సత్యనారాయణ రావు

**జగిత్యాల ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** తెలంగాణాలో అధికార బీఆర్ఎస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని, ప్రజలను మోసగిస్తూ పాలన చేస్తోందని ఎన్నికలొస్తేనే సర్కారుకు అభివృద్ధి గుర్తుకొస్తుందని బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు అన్నారు. శనివారం స్థానిక అన్నపూర్ణ చౌరస్తాలో శక్తి కేంద్రాల ఇంఛార్జీలు ఠాకూర్ పవన్ సింగ్, కొండ్ర రవితేజ ల ఆధ్వర్యంలో ప్రజా గోస బిజెపి భరోసా శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సత్యనారాయణ రావు మాట్లాడుతూ.... బీఆర్ఎస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కుటుంబ పాలనకు తెరలేపిందన్నారు. రాష్ట్రంలో ఇలావుంటే జగిత్యాలలో యావర్ రోడ్డు విస్తరణ ఎన్నికల హామీకే పరిమితమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి అని నిరుద్యోగులను వంచించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణకై ఆయుష్మాన్ భారత్ ను ప్రవేశ పెడితే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా లో అమలుచేయడం లేదన్నారు. పట్టణ రోడ్లన్నీ గుంతల మయమయ్యాయని సత్యనారాయణ రావు ఆరోపించారు. రాష్ట్రంలో స్థానికంగా బోలెడు సమస్యలు ఉన్నాయని ఇప్పుడు ఎన్నికల వేళ ప్రభుత్వం తిరిగి మోసగించేందుకు సిద్ధమయ్యిందన్నారు. స్థానిక నాయకులు పట్టణ సమస్యల పరిష్కారానికి ఇప్పటికైనా ముందుకు రావాలని సత్యనారాయణ రావు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యం, అసెంబ్లీ కన్వీనర్



మదన్మోహన్, పడాల తిరుపతి, పొన్నాల తిరుపతిరెడ్డి, వీరభత్తిని అనిల్, రాపర్తి రాజు, ఆముదరాజు, కొక్కిస సత్తయ్య గౌడ్, కాయితి శంకర్, రాజేష్ ముద్దం, ముద్దం రాము, జున్ను రాజేందర్, జున్ను సంతోష్, పోలింగ్ బూత్ అధ్యక్షులు చిట్ల అశోక్, సముద్రాల శ్రీనివాస్, ఆరు ముళ్ళ రాజ్ కుమార్, బాశెట్టి దుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, పార్టీ శ్రేణులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పారా త్రోబాల్‌లో గోల్డ్ మెడల్ సాధించిన నితీష్

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి లో ఘనస్వాగతం పలికిన యువత, మంజులరెడ్డి ఎల్కతుర్తి లో



డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కు పూలమాల వేసి బైక్ ర్యాలీ ప్రారంభించిన గ్రామ యువత మంజులరెడ్డి కృతజ్ఞతలు తెలిపిన నితీష్, వారి తల్లిదండ్రులు, గ్రామ యువత హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన పెండ్యాల సమ్మయ్య -సంధ్య గార్ల కుమారుడు నితీష్ నేపాల్ లో జరిగిన ఇంటర్నేషనల్ పారా త్రో బాల్ లో రాణించి గోల్డ్ మెడల్ సాధించి, గ్రామానికి విచేస్తున్న నితీష్ కి ఎల్కతుర్తి చౌరస్తాలో ఘన స్వాగతం పలికిన గ్రామ యువత, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి. ఎల్కతుర్తి బస్ స్టాండ్ సర్కిల్ లో భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి పూలమాల వేసి బైక్ ర్యాలీ ని ప్రారంభించిన మంజులరెడ్డి.

గ్రామానికి విచ్చేసిన నితీష్ కి గ్రామప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో దివంగత మాజీ ఎమ్మెల్యే



వెంకట్ రావు విగ్రహనికి పూల వేసిన మంజులరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నితీష్ ని గోల్డ్ మెడల్ సాధించి తల్లిదండ్రులకి,గ్రామానికి పేరు తీసుకుని రావాలన్న నా మాటని నిలబెట్టిన నితీష్ ని చూస్తే ఈరోజు గర్వంగా,ఆనందంగా ఉంది అన్నారు. నితీష్ ఇలానే ఇంటర్నేషనల్ స్థాయిలో రాణించి పై స్థాయికి ఎదగాలని, నా వంతుగా తోడ్పాటు ఎప్పటికి ఉంటుంది అన్నారు.. నితీష్ మాట్లాడుతూ నా టోర్నమెంట్ కి మొత్తం స్పాన్సర్ చేసిన మంజులక్క కి, కోచ్ లకి, గ్రామ యువత కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రావు, గోపాలపూర్ గ్రామ యువత, మంజులక్క యువసేన సభ్యులు, మహిళలు తదితరులున్నారు.

## తెలంగాణ గిరిజన సంఘ రాష్ట్ర మహాసభల గోడపత్రిక విడుదల

**జనగామ ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** తెలంగాణ గిరిజన సంఘం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో మార్చి 1, 2, 3 తేదీలలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల గోడ పత్రికను సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తేజావత్ గణేష్ నాయక్ లు విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో మార్చి ఒకటో తేదీన భారీ బహిరంగ సభ ర్యాలీ ప్రదర్శన ఉంటుందని ఈ ప్రాంతం నుంచి కూడా గిరిజనులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తెగల సంస్కృతితో ఆటపాట కళా ప్రదర్శనతో పాటు రెండు వేల మంది గిరిజన యువతి యువకులతో గ్రీన్ టీ షర్టు కవాతు నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యురాలు బృందాకర , రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు డాక్టర్ మీడియా బాబురావు ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా



నాయకులు అజ్మీర సురేష్ నాయక్ బి. సాయి, కుమార్ ప్రవీణ్ మూడవత్, దుర్గాప్రసాద్, భానోత్ చందు బానోత్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఎస్‌యూఐ తరపున నిరుపేద కుటుంబానికి 30 కిలోల బియ్యం అందించిన జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్.

## తొలి తెలుగు దివ్వె రాజును సన్మానించిన మంత్రి రజనీ

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** తొలి తెలుగు దివ్వె, తెలుగు మూలాల అధ్యయన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర బీసీ నాయకులు పీవీఎల్ఎన్ రాజు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ మంగళగిరి లోని ఏపీఐఐసీ లోని తన ఛాంబర్ లో ఘనంగా సన్మానించినట్లు ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు తెలిపారు. తాను రచించిన గ్రంధంలో రాజు 90 శాతం తెలుగు జాతి ప్రజలకు తెలియని వాస్తవ విషయాలను ఆధారాలతో చారిత్రక సత్యాలను సంకలనం చేసి విడుదల చేశారని అన్నారు. ఆయన రచించిన కొన్ని రచనలను 5వ తరగతిలో



పాఠ్యాంశాలుగా అచ్చువేశారన్నారు. గొప్ప రచయిత రాజును సన్మానించిన హెల్త్ మినిస్టర్ విడదల రజనీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ జీవిత చరిత్ర నృత్య రూపకం

**వేలేరు ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** మండల కేంద్రం వేలేరులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర, సంఘం, శరణం,గచ్చామి, ప్రజా సంఘాల వేదిక



ఆధ్వర్యంలో నృత్య రూపకం ప్రజా సంఘాల వేదిక వేల్పుల రవి ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే నృత్యరూపకాన్ని 20 మంది కళాకారులు శుక్రవారం సాయంత్రం జెడ్పిహెచెస్ వేలేరు మైదానంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. జగ్గరాజు, టీమ్ కెప్టెన్ ఎం. సురేష్, మేనేజర్ ఎం. ప్రశాంత్, అతిథిగా వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, సిపిఎం మండల బాధ్యులు వేల్పుల రవి, డీబీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొయ్యడ కిరణ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొల్లం రాజు, విద్యార్థులు, సామాజిక సంఘాలు, అభ్యుదయవాదులు, స్థానిక ప్రజానీకం ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 27 న నిర్వహించే కేటీఆర్ బహిరంగ సభ

### స్థలాన్ని పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి, కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**వేలేరు ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** ఈనెల 27 న నిర్వహించే బహిరంగ సభకు రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ వేలేరు మండలానికి రానున్న నేపథ్యంలో సభ స్థలాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా కలెక్టర్ సిక్తా



పట్నాయక్, ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తో కలిసి బహిరంగ సభ వేదిక, పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలను వెల్లడించారు. అనంతరం షోడాషపల్లి శివారులో ఏనుమాముల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మార్కెట్ సబ్ యార్డు పనులను పరిశీలించి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రామాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్, ఆర్డీఓ వాసుచంద్ర, జనగామ జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ జవహర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మరిజె నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్ని ఇంటి వద్ద చదివించాలి

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** మండల పరిధిలోని వర్షకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతి రోజు బడికి పంపిస్తూ,ఇంటి



వద్ద వారి చదువు పై శ్రద్ద పెట్టాలని, అప్పుడే మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యా శాఖ పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల కోసం పంపిన లేఖను చదివి వినిపించారు. వంద శాతం ఉత్తీర్ణత రావడానికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.ఈ సమావేశం లో ఉపాధ్యాయులు రాజేందర్, కృష్ణ ప్రసాద్, మురళి, ఇమ్మానుయేల్, మమత, ఇబ్రహీం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శిక్షణ పూర్తి చేసిన మహిళ అభ్యర్థులకు శిక్షణ సర్టిఫికెట్లు

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** సరళ సిల్క్ రీలింగ్ యూనిట్ యజమాని బోయినపల్లి రవీందర్ రావు నూతనంగా ప్రారంబించిన రీలింగ్ యూనిట్ 25 మంది మహిళలకు 10 రోజులు శిక్షణ ఇవ్వడం జరిగిదని మరియు శిక్షణ పూర్తి చేసిన మహిళ అభ్యర్తులకు శిక్షణ సర్టిఫికెట్లూ డి.




మురళీధర్ రెడ్డి, ఉప సంచాలకులు హన్మకొండ జిల్లా గారి చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఉప సంచలకులు గారు మాట్లాడుతూ మహిళ శిక్షణా అభ్యర్థులకు ఉద్దేశించి వారు దారం తీయడంలో వారు నేర్చుకున్న విషయాలు మరియు వారు దారం తీయడంలో మంచి నైపుణ్యత చేపట్టాలి అని కోరడం జరిగినది. ఇట్టి కార్యక్రమం లో సెంటర్ సిల్క్ బోర్డ్ శ్రీ ప్రకాష్ భాటియా, శాస్త్రవేత్త, శ్రీ అశోక్ దేశాయ్, శాస్త్ర వేత్త. ధర్మవరం గార్ల సిల్క్ దారం తీయుటకు (25) మంది మహిళలకు 10 రోజులు శిక్షణ ఇవ్వడం జరుగును. మన హన్మకొండ జిల్లాలో ఇదే మొదటి ది మన ఏరియా పట్టు రైతులకు శుభ సూచకం. రాబోయే రోజులలో ఆటో మేటిక్ రీలింగ్ యూనిట్ కూడ వచ్చును. మల్బరీ తోట ద్వారా మంచి ఆదాయం పొందవచ్చును. ఇట్టి కార్యక్రమంలో ఎం. సారంగ పాణి, పట్టు పరిశ్రమ అధికారి, ఎక్కతుర్తి సిహెచ్. నవీన్ పాల్ రెడ్డి, భీమదేవరపల్లి పట్టు పరిశ్రమ అధికారి హాజరైనారు. మరియు 25 మంది శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పాఠశాల భవనము పరిశీలన

**గొల్లపల్లి ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమాన్ని టిఎస్ ఈడబ్ల్యూ ఐడీసీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి శనివారం గొల్లపల్లి మండలం చందోలి గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చందోలి గ్రామాన్ని



ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రూపాయలు 115 కోట్ల వ్యయంతో పాఠశాల ఆవరణలో ఇటీవల నిర్మించిన అదనపుగా తరగతి గదులు పాఠశాల భవనము ఆయన పరిశీలించారు. భవన నిర్మాణం పనులను పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ అలిశెట్టి రవీందర్ ను ఈ సందర్భంగా శ్రీ రెడ్డి మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలను కార్పెట్ స్కూల్ సంకల్పంతో మన ఊరి మనబడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి పరచడం విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించడం నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడం లక్ష్యంగా కార్యక్రమం చేపట్టినట్టు పేర్కొన్నారు. అనంతరం పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు మొదటిసారిగా గ్రామాన్ని సందర్శించిన చైర్మన్ శ్రీధర్ రెడ్డిని సర్పంచ్ రవీందర్ పూలమాల వేసి శాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నవీన్ కుమార్, కార్యదర్శి మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## చదువు ఒక్కటే మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది..

**మాజీ ఐఏఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం**

**ఘనంగా శ్రీసాయి విజ్ఞాన భారతి కాలేజీ వార్షికోత్సవం**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ఒక్క చదువుతోనే సాధ్యమవుతుందని, చిన్నప్పటి నుంచే కష్టపడి చదివితే జీవితంలో మంచి స్థానంలో స్థిరపడటమే కాకుండా నలుగురికి సాయం చేసినవాళ్ళమవుతామని ఏపీ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పద్మారావునగర్ లోని శ్రీసాయి విజ్ఞాన భారతి జూనియర్, డిగ్రీ మహిళా కళాశాల 31వ వార్షికోత్సవ వేడుకలు సికింద్రాబాద్




లోని హరిహర కళా భవన్ లో వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా, ఇష్టపడి చదవాలని, క్రమశిక్షణ తో కూడిన చదువు జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శ్రీసాయి విజ్ఞాన భారతి కళాశాల గత 31 ఏండ్లుగా ఎందరో మేధావులను, ఉన్నతస్థాయి వ్యక్తులను తయారు చేసిందని కొనియాడారు. కళాశాల నిర్వాహకులను ఈసందర్భంగా ఆయన అభినందించారు. ఈసందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన పలు కల్చరల్ ప్రోగ్రామ్స్ అందరిని అలరించాయి. ఇటీవల నిర్వహించిన పదవతరగతి మోడల్ మ్యాథ్స్ కాంపిటీటివ్ ఎగ్జామ్ విజేతలకు నగదు బహుమతులను,సర్టిపికెట్లను అందచేశారు. కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ హెచ్.వో.డీ చెన్నప్ప, కళ్యాణ వెంకటేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ నోముల ప్రకాశ్, కళాశాల కరస్పాండెట్ సాయిబాబా, చైర్మన్ వై. విజయలక్ష్మీ, ప్రిన్సిపాల్ పి. రమాదేవి, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష కౌన్సిలర్ల వార్డుల అభివృద్ధి పనులకు కేటాయింపులు సమానంగా చూడాలని విజ్ఞప్తి

- మున్సిపల్ బడ్జెట్ సందర్భంగా 35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ

**జగిత్యాల ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** జగిత్యాల మున్సిపల్ బడ్జెట్ 2023-2024 సం సంబందించి అంచనా ఆదాయ వ్యయముల వివరాలు : మొత్తం అంచనా ఆదాయం- 6012.82 లక్షలు. మొత్తం అంచనా వ్యయం- 5053. 85 లక్షలు గా చూపారు. 1. గత సంవత్సర బడ్జెట్ 2022-2023 కన్నా రూ.473.57 లక్షల రూ. తగ్గినది. ఇందులో జనరల్ ఫండ్ కేవలం రూ.201.15 లక్షల రూ. పెరిగినది. గ్రాంట్ల ద్వారా వచ్చే ఆదాయాన్నీ చూసినట్లయితే గత సంవత్సరం కంటే 1545.44 లక్షల రూ. తగ్గినది. దీన్ని బట్టి మనం గ్రాంట్ల ద్వారా వచ్చే ఆదాయం మీద ఆధారపడుకుండా మున్సిపల్ సాదారణ నిదులు పెంచుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అందించే మౌలిక వసతుల కల్పనలో భాగంగా బ్లీచింగ్, ఫాగింగ్ మరియు క్లోరిన్ ఆలం వంటి వాటిపై చాల తక్కువ మొత్తం ఖర్చు చేయడం జరుగుతుంది దీని ఖర్చు సానిటేషన్ విభాగం 6.14 లక్షల రూ. ఇంజనీరింగ్ విభాగం 11.96 లక్షల రూ. మాత్రమే. హరిత హారం కు సంబంధించిన ఖర్చు 194.66 లక్షల రూ. ఇక్కడ "ఖర్చు కనబడుతుంది కానీ లెక్కలు" మాత్రము లేవు. గత సం? 2022-23 కు సంబంధించి పెట్టిన అభివృద్ధి పనులకు సంబందించి 1/3 బడ్జెట్ లో భాగంగా కేటాయించింది 150.33 లక్షల రూ. అయితే ఖర్చు చేసింది కేవలం 72.82 లక్షలు మాత్రమే. వార్డు వారి అభివృద్ధిలో బాగంగా పెట్టిన మొత్తం 256.66 లక్షల రూ. కాని ఖర్చు చేసింది మాత్రము రూ. 151 62 లక్షలు. 1. సిపిఎఫ్:- (క్యాపిటల్ ప్రాజెక్ట్ ఫండ్స్) ఇక్కడ నాన్ గ్రాంటు ద్వారా : (%అ%) 15వ కమీషన్ (15 వ ఆర్థిక సంఘం) రూ. 398.68 లక్షలు, (%అఅ%) స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ - పట్టణ ప్రగతి 425.88 లక్షల రూ. 824.56 లక్షలు. ఈ గ్రాంటు తప్పకుండా ప్రభుత్వం ద్వారా వచ్చే ఆదాయం. ఇతర గ్రాంట్లు :- టియుఎఫ్ఐడిసి ద్వారా 15 కోట్ల రూ.కు అంచనా వేసారు. (%అఅ%) పట్టణ ప్రగతి నిదులు ప్రభుత్వం నుండి 2022-23 సం? గాను వచ్చినవి కేవలం రూ. 243.14 మాత్రమే ఖర్చు చేసింది. మాత్రం రూ. 576.96 లక్షలు. ఈ పై బడ్జెట్ ను మీరు పరిశీలించి ఖర్చులకు సంబందించి అభివృద్ధి పనులకు సంబందించి 1/3 బడ్జెట్ మరియు వార్డు వారి అభివృద్ధిలో గానీ, హరిత హారంకు సంబందించి గానీ, 15వ ఫైనాన్స్ కు సంబంధించి, పట్టణ ప్రగతికి సంబందించి పెట్టిన ఖర్చుల వివరాలు చూసినట్లయితే కేవలం అధికార పార్టీకి సంబంభించిన వార్డులలో మాత్రమే ఈ ఖర్చులు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ప్రతిపక్ష సభ్యుల వార్డులకు సంబంధించి పక్షపాత వైఖరిగా మొండి చేయి చూపించడం జరిగింది. ప్రతి పక్ష కౌన్సిలర్లుగా మేము కోరుకునేది ఒక్కటే పట్టణంలోని అన్నీ వార్డులకు సమానంగా చూస్తూ అభివృద్ధి పనుల కేటాయింపులు సమానంగా చూడాలని మా విజ్ఞప్తి.



## కేశవ పట్నం మోడల్ స్కూల్ సందర్శించిన మల్లన్న టీం

- 750 మంది పిల్లలకు ఒకే స్వీపర్, వాచ్ మెన్
- వంట మనుషులకు 4 నెలలుగా డబ్బులు చెల్లించని ప్రభుత్వం
- అప్పులు తెచ్చి వండిపెడుతున్నామని మండిపడుతున్న వంట మనుషులు
- డబ్బులు సమయానికి కేటాయించాలని డిమాండ్ చేసిన తీన్మార్ మల్లన్న టీం ....

**కేశవపట్నం ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాలను కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అఖిల్ పాషా జిల్లా టీంతో కలిసి సందర్శించారు. పాఠశాలలో ఉన్న పలు సమస్యల గురించి ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ తో కలిసి పాఠశాలలో పిల్లలకు ఉపయోగపడే ల్యాబ్ సెంటర్లు, ఆర్ట్స్ రూమ్, వంటగదులు, వంట సామగ్రి, మరుగుదొడ్లు, మినరల్ వాటర్, ఆట స్థలాన్ని పరిశీలించారు. తరగతి గదుల్లో వెళ్లి పలు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉచిత విద్య, వైద్యం, సత్వర న్యాయం, పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అఖిల్ పాషా మాట్లాడుతూ పాఠశాలకు వెళ్ళగానే ప్రిన్సిపాల్ జ్యోతి మేడం గారు పూర్తి స్థాయిలో సహకరించి, ప్రతి విషయం పై క్షుణ్ణంగా వివరించినందుకు తీన్మార్ మల్లన్న టీం తరపున ధన్యవాదాలు తెలియజేసారు. ఆదర్శ పాఠశాలలకు కంప్యూటర్ ల్యాబ్ పరికరాలు అందజేయకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా పూర్తి పాఠశాలకు వాచ్మెన్ మరియు శ్వీపర్ ను ఒకరొకరిగా కేటాయించడం బాధాకరమని, వారు పూర్తిస్థాయిలో పని చేయలేకపోతున్నామన్నారని, తెలియజేసారు. వంట చేసే వారికి 4 నెలలుగా ప్రభుత్వం డబ్బులు చెల్లించలేదని, మేము అప్పులు తెచ్చి పిల్లలకు వంటలు వండి పెడుతున్నామని, కనీసం మాకు గ్యాస్ సౌకర్యం కూడా ప్రభుత్వం కల్పించడం లేదని, మేమె కట్టెలు ఏరోకొచ్చి వండుతున్నామని వంటమనుషులు మండి పడుతున్నారన్నారు. ఇంతగా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యాలయాలను ప్రభుత్వం కానీ స్థానిక ప్రజాప్రతినిధులు కానీ ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. స్థానిక



ఎమ్మెల్యే రసమయి పాఠశాలను సందర్శించి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెల్లాలని సమస్యను తొందరగా పరిష్కరించి పిల్లలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శరత్ కుమార్, టీం సభ్యులు బూత్కురి మధు, భూతం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దయానిలయంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం (1979 - 2022)

**జనగామ ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** జనగామ దయానిలయం హాస్టల్లో 1979 నుంచి 2022 వరకు ఉచిత ఆవాసం విద్యను పొందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా కొనసాగింది. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా దయా నిలయం వ్యవస్థాపకులు డాక్టర్ కె.యం. జాన్ జయమణి దంపతులు పాల్గొన్నారు. నిరుపేద విద్యార్థులకు ఉచిత ఆవాసాన్ని విద్యను అందించాలనే తలంపుతో 1979లో దయా నిలయం స్థాపించబడినది. ఇప్పటివరకు అనేకమంది పేద విద్యార్థిని విద్యార్థులు ఉచిత విద్యనభ్యసించారు. 1979 నుంచి 2022 వరకు దయానిలయంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి తామే స్వచ్ఛందంగా ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరైన దయానిలయం వ్యవస్థాపకులు డాక్టర్ కె. యం. జాన్ జయమణి మాట్లాడుతూ దేవుని కృపతో దేవుని ప్రణాళికగా దయానిలయం ఏర్పడిందని, కుల మత వర్గ ప్రాంతం పేద ధనిక అనే భేదం లేకుండా పేద విద్యార్థులకు ఆవాసం విద్యను ఉచితంగా కల్పించాలని సదుద్దేశంతో స్థాపించబడిన దయా నిలయంలో ఇప్పటివరకు వేలాదిమంది విద్యార్థులు విద్యనభ్యసించి వారి వారి రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉండడం ఆనందాన్ని కలగజేస్తుందన్నారు. దయానిలయం హాస్టల్ గా కాకుండా ఇకనుంచి ఒక సంస్థగా కొనసాగాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మీ జీవితంలో మీకు కల్పించబడిన దయానిలయం లాంటి అవకాశం మీరు మరికొంతమందికి కల్పించి వారి ఉన్నతికి తప్పకుండా తోడ్పడాలని అప్పుడే దయాని లేయని యొక్క ఆశయం నెరవేరుతుందని, సేవా భావం అలవర్చుకొని ప్రతి ఒక్కరూ కనీసం ఒకరిద్దర విద్యార్థులకైన సహాయం చేయాలని పూర్వ విద్యార్థులకు పిలుపునిచ్చారు. హాజరైన పూర్వ విద్యార్థులను చింత శారద డిగ్రీ కళాశాల కొత్తగూడెం ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు. వేల్పుల కవిత



సూపర్డెంట్ వెటర్నరీ డిపార్ట్మెంట్ ములుగు లో పనిచేస్తున్నారు .జి అన్నపూర్ణ అడ్వకేట్ వరంగల్ లో అడ్వకేట్ గా వర్క్ చేస్తున్నారు. జి. అనురాధ జూనియర్ అసిస్టెంట్ ఇందులో ఎంపీపీ నర్మెట్ట, జి. ప్రేమలత ఎంజీఎం స్టాఫ్ నర్స్ గా ఉన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు విన్ స్టన్ ముద్దమల్లె, పాల్ విగ్, క్యారోలిన్ విగ్, హేబ్రా మెర్లిన్ దయానిలయం సిబ్బంది, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అదుపు తప్పితే ఘోర ప్రమాదమే

- తుమ్మనపల్లి వంతెన రాత్రి అయితే వంతెనపై
- ప్రయాణం భయం భయం

**హుజురాబాద్ పిబ్రవరి 25 (ప్రజామంటలు):** హుజురాబాద్ మండలం తుమ్మలపల్లి ప్రధాన రహదారి కరీంనగర్-వరంగల్ హైవే ఎన్హెచ్ -563 రహదారిపై ఉన్న వంతెన పిల్లర్లు గతంలో వాహనం అదుపు తప్పి పిల్లర్లకు తగడంతో విరిగిపోయింది. ప్రతిరోజు ఆ వంతెన పై నుండి వందల సంఖ్యలో వాహనాలు వస్తుంటాయి పోతుంటాయి. అటు పగలు ఇటు రాత్రి వేళలో వాహనదారులకు ఆ వంతెనపైన ప్రయాణం భయంగా రక్షణ లేకుండా పోతుందని వాహనదారులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వంతెనకు సరైన మరమ్మతులు చేపట్టి వాహనదారులకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.




## ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభిస్తాం

**ఆర్థిక మంత్రి హరీష్ రావు**

**హుస్నాబాద్ మార్కెట్ కమిటీ**

**పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో వెల్లడి**

**హుస్నాబాద్ 25 ఫిబ్రవరి (ప్రజామంటలు):** హుస్నాబాద్ మార్కెట్ ఆవరణలో మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్,



హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సమక్షంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజినీ తిరుపతి రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.... త్వరలో అక్కన్నపేట మండలానికి వ్యవసాయ సబ్ అగ్రికల్చర్ మార్కెట్ మరియు చిగురుమామిడి మండలానికి సబ్ అగ్రికల్చర్ మార్కెట్ ఏర్పాటు చేస్తామని త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా గౌరవెల్లి ప్రాజెక్టు ను ప్రారంభిస్తాం. నిర్వాసితులు కోసం అదనంగా గౌరవెల్లి ప్రాజెక్టు కోసం 87 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలో 1లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని హుస్నాబాద్ నియోజక వర్గానికి అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తునట్లు తెలిపారు. హుస్నాబాద్ లో డివిజన్ స్థాయి లో ఏసీపీ ఆఫీస్, ఆర్డిఓ ఆఫీస్, ఎలక్ట్రసిటీ డీఈ ఆఫీస్ అన్ని సదుపాయాలతో ఫైర్ స్టేషన్, ఎంవిఐ ఆఫీస్ మరియు 50 పడకలతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరియు 50 పడకలతో మాత శిశువు కేంద్రంతో పాటు డయాలసిస్ కేంద్రంన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2 కోట్ల తో హుస్నాబాద్ మున్సిపాలిటీ భవన నిర్మాణంతో పాటు 3.5 కోట్ల తో ఎల్లమ్మ చెరువు మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. 40 కోట్ల రూపాయలతో అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సిద్ధిపేట జె పి చైర్ పర్సన్ రోజా శర్మ వైస్ చైర్ పర్సన్ రాజిరెడ్డి హనుమకొండ జె.పి. చైర్ పర్సన్ సుధీర్ బాబు హుస్నాబాద్, అక్కన్నపెట్ ఎం పి పి లు హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన

**హుజురాబాద్ ఫిబ్రవరి 25 (ప్రజామంటలు):** పట్టణ పోలీస్ స్టేషన్లో శనివారం లా అండ్ ఆర్డర్ డిసిపి శ్రీనివాస్ యాంటీ డ్రగ్స్, షీ టీమ్స్, సైబర్ క్రైమ్ లపై జమ్మికుంట పరిధిలో ఉన్న జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్





ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్చి మూడో తేదీన కరీంనగర్ లో జరగబోయే చాలెంజ్ 2023 అను ప్రోగ్రాం మీద లక్ష మంది విద్యార్థులకు అవగాహన కల్పించుట కొరకై అవగాహన సదస్సును నిర్వహించనున్నామని అన్నారు. జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో విద్యార్థులను మోబలైజేషన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏసిపి కోట్ల వెంకట్ రెడ్డి, హుజురాబాద్ పట్టణ సీఐ బొల్లం రమేష్, హుజరాబాద్ రూరల్ సీఐ జనార్ధన్ మరియు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో రాజనీతి శాస్త్ర బోధించే అధ్యాపకునికి డాక్టరేట్.,

**జగిత్యాల ఫిబ్రవరి 25 (ప్రజా మంటలు) :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న ఎం .సత్య



ప్రకాష్ కి "ఇంటర్ స్టేట్ రివర్ వాటర్ డిస్ప్యూట్స్ ఆన్ ఇండియా ఏ కేస్ స్టడీ ఆన్ గోదావరి రివర్" అనే అంశంపై పరిశోధనా వ్యాసం సమర్పించినందుకు శ్రీ రామానంద తీర్థ మరాత్వాడ యూనివర్సిటీ లో పీ .హెచ్ డీ పట్టాను ప్రధానం చేశారు, వీరికి డాక్టరేట్ పట్టా రావడం పట్ల జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం .సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై సత్యనారాయణ అభినందనలు తెలిపారు., వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మస్రూర్ సుల్తానా , రహీమ్ ,డాక్టర్ హర్ జ్యోత్ కౌర్,ఎం శ్రీనివాస్ రెడ్డి , చంద్రయ్య పడాల తిరుపతి , స్వరూప రాణి , ఏ.జ్యోతి లక్ష్మి ,ఆర్. శ్రీనివాస్, శంకరయ్య మానస, తదితర ఉపన్యాసక బృందం బొధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

### కొండగట్టు ఆలయ చోరీ నేపథ్యంలో

### వాచ్ మెన్ సస్పెండ్ పలువురు సిబ్బందికి మెమోలు జారీ

**కొండగట్టు ఫిబ్రవరి 25(ప్రజా మంటలు) :** జగిత్యాల జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయంలో గురువారం అర్ధరాత్రి వెండి సామాన్లు గర్భాలయం నుండి చోరీకి గురైన సంఘటన విధితమే ఈ నేపథ్యంలో వాచ్ మెన్ శంకర్ ను విధుల నుండి తొలగించగా ఆలయ ఇన్స్పెక్టర్ యాదగిరి తో పాటు హుండీ కీపర్ చంద్రమౌళికి మరియు విధుల్లో ఉన్న నలుగురు హొంగార్డులకు మెమోలు జారీ చేశారు. ఇదిలా ఉండగా ఆలయ ఉప అర్చకుడు ఆలయం మూసిన తర్వాత పవళింపు సేవ అనంతరం తన విధులు పూర్తిచేసుకుని ఆలయంలో నిద్రించకపోవడం కూడా ఒక కారణంగా ఆలయ సిబ్బంది అనుకుంటున్నారు. రాత్రి విధుల్లో ఉన్న అర్చకుడు పవళింపు సేవ అనంతరం ఆలయానికి తాళాలు వేసి నిబంధనల ప్రకారం అక్కడే ఆలయంలో నిద్రించి ఉండాల్సిందని అలా జరగక ఉప అర్చకుడు జగిత్యాలకు వెళ్లిపోయినట్లు భావిస్తున్నారు అర్చకుడి పై ఎలాంటి చర్య తీసుకోకపోవడం పై ఆలయ సిబ్బంది చర్చించుకుంటున్నారు.

## గోదావరిఖని లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో దారుణం

### డెలివరీ చేసి కడుపులోనే కత్తెర మరచిన డాక్టర్

**గోదావరిఖని ఫిబ్రవరి 25 (ప్రజా మంటలు) :** ఓ స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో ఓ మహిళకు ఐదేళ్ల కిందట డెలివరీ చేసిన వైద్యురాలు కత్తెర కడుపులోనే మర్చిపోయింది. సదరు మహిళ కడుపు నొప్పితో బాధపడుతూ హైదరాబాదులోని ఓ హాస్పిటల్ లో స్కాన్ చేయించుకోగా కడుపులో కత్తెర ఉన్నట్టు తెలిసింది., బాధితురాలు గోదావరిఖని ఆసుపత్రికి వచ్చి వైద్యురాలి ని నిలదీయగా పొరపాటు జరిగిందని ఆసుపత్రి ఖర్చు అంతా నేనే భరిస్తానని. వైద్యురాలు చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

## ప్లాస్టిక్ నిషేధంపై టీటీడీ మరో ప్రయత్నం

### ఇక నుంచి లడ్డు ప్రసాదం తాటాకు బుట్టలోనే

**తిరుమల ఫిబ్రవరి 25 (ప్రజా మంటలు) :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలలో సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం అమలు చేసే విధంగా



టీటీడీ మరో నిర్ణయంతీసుకుకుంది. తిరుమలలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా టీటీడీ మరో ప్రయత్నంలో భాగంగా, శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని ఇక నుంచి తాటాకు బుట్టల్లో భక్తులకు అందించే ఆలోచనలో ఉంది. తిరుమలలో వాతావరణ కాలుష్యాన్ని కట్టడి చేసేలా తాటాకు బుట్టలను ప్రయోగత్మకంగా అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది..

## కొండగట్టు లో భక్తులు పోగొట్టుకున్న సొమ్మును రికవరీ చేసిన పోలీసులు

**మల్యాల ఫిబ్రవరి 25 (ప్రజా మంటలు) :** కొత్తగూడెం జిల్లా, భద్రాద్రికి చెందిన భాసంశెట్టి వెంకటలక్ష్మి, ఆమె భర్త రాంమోహన్ రావు కుటుంబ సభ్యులతో కలిసి కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనంకు వచ్చారు. ఈ క్రమంలో వెంకటలక్ష్మి



బ్యాగ్ పోగొట్టుకుంది. ఎంతకీ దొరకపోవడంతో స్థానిక అవుట్ పోస్ట్ సిబ్బందికి పిర్యాదు చేయగా, వెంటనే పోలీస్ సిబ్బంది బ్యాగ్ వెతికి పెట్టుకొని వారికి అందజేశారు. బ్యాగ్ లో రెండు తులాల బంగారు ఆభరణం, దాదాపు 7 వేలు నగదు, చిన్న మొబైల్ ఉన్నట్లు ఏఎస్ఐ శ్రీనివాస్, హొం గార్డ్ సంపత్ తెలిపారు. బ్యాగ్ వెతికి అందజేసిన పోలీస్ సిబ్బందిని వారు అభినందిచారు.

## నరసింహునిపేట గ్రామ పంచాయతి భావనానికి శంఖుస్థాపన



**మల్యాల ఫిబ్రవరి 25 (ప్రజా మంటలు) :** పెగడపెల్లి మండల నరసింహునిపేట గ్రామంలో 20లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయితి భవనానికి రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ శంకుస్థాపన చేశారు. ,జెడ్పీటీసీ రాజేందర్ రావు,వొరుగంటి రమణరావు గారు, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి,సర్పంచ్ నెరువట్ల బాబుస్వామీ,లోక నిర్మల మల్లారెడ్డి,వైస్ ఎంపీపీ ప్రసాద్,ఎంపీటీసీ చిర్ర రజిత రమణాకర్,మరియు ప్యాక్ చైర్మన్లు,ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు -మనబడి పనులు వేగంగా పూర్తి చేయాలి

**- పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**:టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి**

**మల్యాల/జగిత్యాల ఫిబ్రవరి 25 (ప్రజా మంటలు) :** మనఊరు–మనబడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనులను ఫిబ్రవరి లోపు పూర్తి చేయాలని టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి సూచించారు. మల్యాల మండలం రామన్న పేట, గొల్ల పల్లి మండలం చందొలి, జగిత్యాల అర్బన్ మండలాల్లో పర్యటించి, మనఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనులను పరిశీలించారు. రామన్న పేట గ్రామంలో జిల్లా పరిషత్, ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని మౌలిక సౌకర్యాలతో కూడిన వసతులను కల్పిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్న పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలకు వచ్చేవిధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పనుల పురోగతిపై చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జగిత్యాల అర్బన్ మండల కేంద్రంలోని పలు పాఠశాలను చైర్మన్ సందర్శించారు. జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయంలో మన ఊరు –మన బడి కింద జిల్లాలో మొదటి విడత కింద చేపట్టిన 274 పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. మన ఊరు %% మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ఫిబ్రవరి నెలాఖరులోగా ఆయా పాఠశాలల పనులు పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో



జిల్లా అదనపు కలెక్టర్ మందామకరంద్, జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారులు ,పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు ,ఇరిగేషన్ కార్యనిర్వాక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాక ఇంజనీర్లు, సహాయ కార్యానిర్వాహక ఇంజనీరు లు పాల్గొన్నారు.

## కృతి దూకుడు తగ్గినట్లేనా..?

### టాలీవుడ్‌లో తగ్గిన ఆఫర్లు

టాలీవుడ్‌కి ఉప్పెనలా దూసుకొచ్చింది బ్యూటీ కృతిశెట్టి. తొలి సినిమా 'ఉప్పెన'తోనే బ్లాక్ బస్టర్ ఖాతాలో వేసుకుంది. దీంతో వరుసగా అవకాశాలు క్యూ కట్టాయి. అదనంగా అమ్మడు బ్యూటీ సినిమాలకు అస్సెట్ గా మారింది. 'శ్యామ్ సింఘరాయ్'..'బంగార్రాజు'...'వారియర్'..'మాచర్ల నియోజక వర్గం' లాంటి చిత్రాల్లో నటించింది. వాటి ఫలితాలు ఎలా ఉన్నా? కృతి కి మంచి భవిష్యత్ ఉంటుందని అంతా భావించారు. కానీ ఇప్పుడా వేగం కృతిలో కనిపించలేదు. కృతి డేటా చెక్ చేస్తే 'కస్టడీ' మినహా మరో కొత్త సినిమా లేదు. దీంతో ఈ సినిమా కృతికి కీలకంగా మారింది. ఈ సినిమా విడుదలై సక్సెస్ అయితే తప్ప కొత్త ఛాన్స్ వచ్చేలా లేదని నెట్టింట ప్రచారం సాగుతోంది. గతంలో 'బంగార్రాజు' సినిమాలో చైతన్యకి జోడీగా నటించింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాలు సాధించింది. మరోసారి అదే సక్సెస్ సెంటిమెంట్ వర్కౌట్ అవ్వాలి. లేకపోతే కృతికి మరో తెలుగు అవకాశం కష్టమనే అంటున్నారు. నాయికల మధ్య ఉన్న పోటీ సహా కొత్త భామల ఎంట్రీ కూడా జోరుగా సాగుతుండటంతో ఫెయిల్యూర్స్ అవకాశాలకి దూరం చేస్తాయన్న వాదన గట్టిగానే వినిపిస్తుంది. మరి ఈ సవాళ్లనంటిని ఎలా ఎదుర్కుంటుందన్నిచూడాలి. వారియర్ తో కొలీవుడ్ లోనూ లాంచ్ అయింది. ఈసినిమా అక్కడ బ్యూటీకి తొలి చిత్రం.



నేరుగా తమిళ హీరోతో రొమాన్స్ చేసే ఛాన్స్ అయితే ఇంత వరకూ రాలేదు. అయితే మాలీవుడ్ లో మాత్రం ఎంట్రీ ఇచ్చేసింది. ప్రస్తుతం అక్కడో సినిమా చేస్తుంది.

## హాట్ బ్యూటీ నేహా మాలిక్

బాలీవుడ్ సెలబ్రిటీలు గ్లామర్ ప్రదర్శన విషయంలో ఏమాత్రం తగ్గరు. బట్టలు ఎంతో పొదుపుగా వేసుకుంటారు. చిట్టి పొట్టి దుస్తుల్లో తమ అంద చందాలను ప్రదర్శిస్తుంటారు. మోడల్స్ హీరోయిన్స్ అందరూ తమ గ్లామర్ ను ఒలకబోస్తూ కుర్రాళ్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. సోషల్ మీడియాలో తమ హాట్ హాట్ ఫోటోలు పోస్టు చేస్తూ సెగలు పుట్టిస్తుంటారు. అలాంటి హాట్ మోడల్స్ ఒకరే నేహా మాలిక్. ఒకవైపు మోడలింగ్ చేస్తూనే అడపాదడపా సిల్వర్ స్క్రీన్ పై కూడా కనిపిస్తుంది నేహా మాలిక్. ముందు నుండి మోడలింగ్ ఫీల్డ్ లో ఉండటం వల్ల గ్లామర్ ప్రదర్శన విషయంలో ఏమాత్రం తగ్గకుండా ఫుల్ బాడీ షో చేసేస్తోంది ఈ బ్యూటీ. మంచి స్ట్రక్చర్ సూపర్ హాట్ ఫిగర్ కావడంతో తన గ్లామర్ షోకు కుర్రకారులో పిచ్చ క్రేజ్ వచ్చింది. తన మార్క్ అందాలను షో చేస్తూ సోషల్ మీడియాలో హీట్ పెంచుతోంది. ఎక్కడ ఏ మొహమాటం లేకుండా తన గ్లామర్ ను ప్రదర్శిస్తుంది. బీచ్ లో ఈ అమ్మడి పరువాల విందు ఇస్తూ ఇన్ స్టా లో సెగలు పుట్టిస్తోంది. బీచ్ లో ఒకవైపు సముద్ర అలలు ఉప్పొంగుతుంటే.. మరోవైపు నేహా మాలిక్ తన అందాల పొంగులను చూపిస్తూ కుర్రాళ్లు చొంగ కార్చుకునేలా చేస్తోంది. సముద్రం ఒడ్డున చక్కగా చెక్కిన ఎల్లోరా శిల్పంలా కనులకు విందు చేస్తోంది. నేహా మాలిక్ అందాల విందు మామూలుగా ఉండటం లేదు. తన తోటి మోడల్స్ సైతం మైమరిచిపోయేలా గ్లామర్ షో చేస్తోంది. ఈ పిక్ లో నేహా మాలిక్ టూ పీస్ బికినీ వేసుకుంది. ఒకవైపు తన ఎద పొందులు అలరిస్తుంటే మరోవైపు నడుము థైస్ హాట్ నెస్ పిచ్చెక్కిస్తున్నాయి. సముద్రంలో నుండి అలా నడుస్తూ ఆహా ఏం అందం అనేలా ఉన్నాయి. థైస్ నడుము ఎద పొంగులకు బీచ్ ఇసుక అంటుకుని తన అందాన్ని ఆస్వాదిస్తుంది అన్నట్లుగా పిక్స్ ఉన్నాయి. ప్రస్తుతం నేహా మాలిక్ మోడలింగ్ లో అప్పుడప్పుడు సిల్వర్ స్క్రీన్ పై కనిపిస్తూనే మరో వైపు ఇలాంటి ఎక్స్ పోజింగ్ పిక్స్ తో ఇన్ స్టాలో తన ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది.



## వరుస ఆఫర్లతో జోష్‌లో శృతిహాసన్

ప్రస్తుతం తెలుగు సినిమా ఇండస్ట్రీ లో వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో కెరీర్‌ను ముందుకు సాగిస్తున్న సీనియర్ హీరోయిన్లలో ఒకరు అయిన శృతి హాసన్ గురించి ప్రత్యేకంగా తెలుగు సినీ ప్రేమికులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. శృతి హాసన్ ఇప్పటికే ఈ సంవత్సరం సంక్రాంతి కానుకగా విడుదల అయిన వాల్టేరు వీరయ్య ... వీర సింహా రెడ్డి మూవీ లతో ప్రేక్షకులను పలకరించింది. ఈ మూవీ లలో వాల్తేరు వీరయ్య మూవీ లో చిరంజీవి సరసన శృతి హాసన్ హీరోయిన్ గా నటించగా ... వీర సింహా రెడ్డి మూవీ లో బాలకృష్ణ సరసన హీరోయిన్ గా నటించింది. ఈ రెండు మూవీ లు కూడా ఈ సంవత్సరం సంక్రాంతి కానుకగా ఒక రోజు తేడాతో విడుదల అయ్యి బాక్స్ ఆఫీస్ దగ్గర రెండు మూవీ లు కూడా అద్భుతమైన విజయాలను అందుకున్నాయి. ఈ మూవీ ల ద్వారా శృతి హాసన్ క్రేజ్ తెలుగు సినిమా ఇండస్ట్రీ లో మరింతగా పెరిగిపోయింది. ఇది ఇలా ఉంటే ప్రస్తుతం శృతి ... రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా కే జి ఎఫ్ మూవీ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న సలార్ అనే మూవీ లో హీరోయిన్ గా నటిస్తున్న విషయం మన అందరికీ తెలిసిందే. కొంత కాలం క్రితమే ఈ మూవీ లో శ్రుతి ... ఆధ్య అనే పాత్రలో కనిపించబోతున్నట్లు ఈ సినిమా బృందం అధికారికంగా ప్రకటించింది.



## వ్యాపార అభివృద్ధి-ఆవిష్కరణలకు "అవకాశాలు-సవాళ్లు"

### అవగాహన కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల ఫిబ్రవరి 25 (ప్రజా మంటలు) :** హైదరాబాద్ కు చెందిన స్టేట్ టి లైఫ్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 28 న మహిళలు–యువతీ యువకుల వ్యాపార అభివృద్ధి–ఆవిష్కరణలకు "అవకాశాలు సవాళ్లు" పేరిట జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్ లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్ ను



జిల్లా కలెక్టర్ శ్రీమతి యాస్మిన్ బాషా ఆవిష్కరించారు. కార్యక్రమంలో టి–లైఫ్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు తాటిపర్తి దీపిక రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి పొన్నాల శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి యాస్మిన్ బాషా మాట్లాడుతూ...మహిళా సంఘాలు, మహిళ ఎంటర్ప్రెన్యూయర్ లు తయారు చేస్తున్న వివిధ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం, ఉత్పత్తులకు బ్రాండింగ్, వివిధ సంస్థలతో అనుసంధానం, బిజినెస్ ప్లాన్ పై జిల్లా కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడానికి ముందుకు వస్తున్న టి–లైఫ్ సంస్థ ప్రతినిధులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు.

## హైకోర్టు న్యాయమూర్తి జువ్వడి శ్రీ దేవిని సన్మానించిన న్యాయవాదులు

**ధర్మపురి ఫిబ్రవరి 25 (ప్రజా మంటలు) :** హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసి, మొదటిసారి తమ స్వగ్రామమైన తిమ్మాపూర్ కు విచ్చేసిన జస్టిస్ జువ్వాడి శ్రీ దేవిని, ధర్మపురి కోర్టు సివిల్ జడ్జి శ్యాంప్రసాద్,



న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందించారుధర్మపురి కోర్టు మౌలిక సదుపాయాలు ఇతర పలు అంశాలను చర్చించారు ఈ కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెత్తపు లక్ష్మన్ న్యాయవాదులు ఎర్ర నర్సయ్య కొండపల్కల వెంకటేశ్వరరావు గడ్డం లింగారెడ్డి మామిడాల శ్రీకాంత్ రామడుగు రాజేష్ సాంబరాజుల కార్తిక్ జాజాల రమేష్ బత్తిని ఇంద్రకరణ్ పాల్గొన్నారు.

## వెల్గటూర్ వైన్స్, రాయపట్నం శివాలయం టెంపుల్‌లో దొంగతనానికి యత్నించిన వారి అరెస్ట్

**ధర్మపురి ఫిబ్రవరి 25 (ప్రజా మంటలు) :** వెల్గటూర్ మండల కేంద్రం లోని మహలక్ష్మి వైన్స్ షాప్ లో దొంగతనం చేసి, అక్కడే సైన్స్ కాపలదరుడిని



కొట్టి గాయపరచిన, తరువాతి రెండు రోజులకు రాయపట్నం,గోదావరి రోడ్డు లోని శివాలయం టెంపుల్ లో హుండి పగులగొట్టె దొంగతనం చేసే ప్రయత్నం చేసిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. స్తంబంపల్లి శివారు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితులు గంధం నరేష్, తుర్పాటి మైసయ్య లు రెండు టీవీఎస్ మోపెడ్ ల మీద అనుమానాస్పదం గా వస్తుండగా, వారిని ఆపి వివరాలసేకరణ సాయందర్భంగా వాహనంపై నుండి, మోపడ్ వెనుక కూర్చున్న పత్తి కనుకయ్య నిందితుడు పారిపోయినాడు, వెంటనే మిగతా ఇద్దరినీ పట్టుకుని అరెస్టు చేశారు. వీరితో పాటు ఒక మైనర్ బాలుడు కూడా నేరం లో పాల్గొన్నట్లు తేలింది. పారిపోయిన నిందితుడి కొరకు పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. నిందుతులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ధర్మపురి సిఐ,ఎస్ఐలు, వెల్గటూర్, బుగ్గారం ఎస్ఐలు, శ్రీనివాస్, రమేశ్, మల్లేశ్, వెంకటేష్, కేశవ్, ముస్తఫా, నవీన్ కుమార్, ఆదిల్, రాజేష్ మరియు తిరుపతిలనుజగిత్యాల ఎస్పీ ఏ. భాస్కర్, డిఎస్పీరాతనాపురం ప్రకాష్ అభినందించినారు.



మన ఊరు మన బడి కార్యక్రమ పనుల పురోగతిని సమీక్షించేందుకు వచ్చిన టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి కి జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com